www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 29 శనివారం, జూన్ 13, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ

## - తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- హిట్లర్ ఆదర్శమని ఎవరైనా చెబుతారా
- మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ భేటీ



**న్యూఢిల్లీ,జూన్ 12 :** తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు..పోవచ్చన్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో

మిగతా2లో...

# యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

- పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి
- అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,జూన్ 12 :** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహి తంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు

మిగతా2లో...

# రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

## - విజేతల జాబితాలో ఖర్గే, తరుణ్ చుగ్



**న్యూఢిల్లీ,జూన్ 12:** రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు

మిగతా2లో...

# సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

- నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్న మంత్రులు
- హరీష్ రావు లాగా అవినీతి తమకు తెలియదని ఖండన



**సిద్ధిపేట,జూన్ 12:** సంక్షేమ శాఖలో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తమ శాఖల్లో తప్పు జరిగిందనేందుకు ఎలాంటి విచారణకు అయినా తాము దేనికైనా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను, మైనార్టీ శాఖ మంత్రిగా అజారుద్దీన్, ఎస్సీ, ఎస్టీ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ ఉన్నామని పేర్కొన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా మంత్రులుగా సంబంధం లేకుండా ప్రిన్సిపాల్

మిగతా2లో...

# సర్ ప్రక్రియ .. ఓ భూతం లాంటిది

## చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,జూన్ 12 :** ఎస్ఐఆర్ సర్ ఆనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.

మిగతా2లో...



# మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

## నామినేషన్ తిరస్కరణపై పిటిషన్ కొట్టివేత

## ఎన్నికలయ్యాక హైకోర్టును ఆశ్రయించాలని సూచన

**న్యూఢిల్లీ,జూన్ 12 :** రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుతం ఎన్నికల పక్రియ కొనసాగుతు న్నందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేస్తూ, మీనాక్షి

మిగతా2లో...

# భారత నావికుల మృతిపై స్పందించని ప్రధాని

## - అమెరికాకు లొంగిపోయాడంటూ రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,జూన్ 12 :** గతవారం అమెరికా బలగాలు ఒమన్ తీరం వద్ద ఉన్న 'సెట్టెబెల్లో' నౌకపై చేసిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందారు. ఈ ఘటనపై ప్రధాని మౌనం వహించడంపై శుక్రవారం లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆగ్రహం

మిగతా2లో...

# పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

- రష్యాతో చమురు కొనుగోళ్లను సమర్థించిన జైశంకర్
- అమెరికా సుంకాల విధింపులో నైతికత లేదన్న మంత్రి




# రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

- ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం
- కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం



# శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా? మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే ఆయనను కలిసినట్లు తెలిసింది.

# సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీ సవ్యసాచి ఘోష్‌కు తాము నిర్ణయాధికారం ఇచ్చామని గుర్తు చేశారు. అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడి ఆయన.. తన స్థాయిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి జరుగుతుందనే భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పక్షాన చెబుతున్నానని.. సంక్షేమ శాఖల్లో అవినీతి జరిగిందని రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. పేదలకు విద్య, నాణ్యమైన ఆహారం అందాలనే ఆలోచన తమకు ఉందని తెలిపారు. అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు.

ఈ అవినీతిపై చర్చించేందుకు మీరే డేట్ టైమ్ ఫిక్స్ చేయండి.. చర్చిద్దామంటూ హరీశ్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు. గురుకుల విద్యార్థుల షూస్, యూనిఫాం, బుక్స్ టెండర్‌లో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీష్ రావు ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. తాము జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచామని గుర్తు చేశారు. మొత్తం టెండర్ విలువే రూ.687 కోట్లు అని వివరించారు. రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని హరీశ్ రావు పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. వారు అవినీతి చేసినట్లే తాము చేశామని అనుకుంటున్నారా? అంటూ బీఆర్ఎస్ నేతను మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఏడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం తాము మంచి ఆలోచన చేస్తే హరీశ్ రావుకు అక్కసు ఎందుకు? అని ప్రశ్నించారు. మీరు గురుకులాలకు ఒక్క కొత్త భవనం అయినా నిర్మించారా?.. ఎస్సీ విద్యార్థుల కోసం ఒక్క హాస్టల్ భవనం అయినా కట్టించారా? అని హరీశ్ రావుకు ఈ సందర్భంగా ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ హరీశ్ రావుకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలకు కూడా కొంత శాతం ప్రొక్యూర్‌మెంట్‌కు అవకాశం ఇచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

# మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

**ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి**

**రేవంత్‌కే ఫ్యూచర్ లేదు..ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్,జూన్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుం డా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు.మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించా రు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజ న్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినంద నలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు. ప్రతి నెలా డబ్బుల మూట పంపితేనే ఆయన పదవి ఉంటుంది. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని అందరికీ తెలుసు. కాబట్టి, షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమన్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక్ ఉండదు, కానీ ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి? సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అని ఊహల్లో బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఒక్క వర్షానికే నగరం చెరువులను తలపించిందన్నారు. దీనికి రేవంత్ రెడ్డి చేతకాని తనమే కారణమన్నారు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటు న్నరు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందల చెరువులను సుందరీకరించామని గుర్తు చేశారు. ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి. డీలిమిటేషన్లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా? దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

# సర్ ప్రక్రియ .. ఓ భూతం లాంటిది

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ధి పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు.

తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని స్పష్టం చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు.

కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు.

గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

# పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

**న్యూఢిల్లీ,జూన్ 12:** యూరప్ అందించే ఆయుధాలతో ఇండియాపై దాడులు జరుగుతున్నాయని, కానీ, యూరప్‌పై దాడులకు ఇండియా ఆయుధాలు అందించడం లేదని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్ విమర్శించారు. రష్యా నుంచి ఇండియా చమురు కొనుగోలు చేయడాన్ని వెస్టర్న్ కంట్రీస్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇండియా తరఫున జైశంకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫిన్లాండ్‌లో జరుగుతున్న కుల్టారంటా టాక్స్ కార్యక్రమంలో జైశంకర్ శుక్రవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రష్యా నుంచి ఇండియా చమురు కొనుగోలు, యూరప్ దేశాల అభ్యంతరంపై మాట్లాడారు. రష్యా నుంచి ఇండియా చమురు కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్న రష్యా నుంచి ఇండియా చమురు ఎలా కొంటుందని యూరప్ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. దీనిపై జైశంకర్ ఘాటుగా స్పందించారు. యూరప్ దేశాల నైతికతపై ప్రశ్నించారు. యూరప్ దేశాలు ఆయుధాలు అందిస్తుంటే, ఇండియాపై దాడులు జరుగుతున్నాయన్నారు. అలాంటి దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలును ప్రశ్నించే అర్హత లేదన్నారు. అందుబాటు ధరలు, లభ్యతను బట్టి ఇండియా తన అవసరాలకు అనుగుణంగా చమురు కొనుగోలు చేస్తుందని చెప్పారు. రష్యా నుంచి చమురు కొనే యూరప్ దేశాలు మిడిల్ ఈస్ట్ నుంచి ఆయిల్ కొనడం వల్ల రష్యా చమురు భారీగా మిగులుతోందని, దీంతో తాము ఆ దేశం నుంచి ఆయిల్ కొంటున్నామని వివరించారు.గతంలో రష్యా నుంచి చమురు ఇండియా చమురు కొనుగోలును అమెరికా కూడా ప్రోత్సహించిందన్నారు. ఇండియాకు వ్యతిరేకంగా ఉన్న దేశాలకు యూరప్ దశాబ్దాలుగా ఆయుధాలు సరఫరా చేస్తోందని గుర్తు చేశారు. యూరప్ చాలా ఏళ్లుగా అమ్ముతున్న ఆయుధాలతోనే ఇండియాపై దాడి జరుగుతోందని చెప్పారు. అయితే, యూరప్‌పై దాడులకు మాత్రం భారత్ ఎలాంటి ఆయుధాలు అందించడం లేదన్నారు. యూరప్ ఆయుధాలు కూడా ఇండియాపై దాడికి రాకూడదన్నారు.

# భారత నావికుల మృతిపై స్పందించని ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. కాగా, 'అంతర్జాతీయ జలాల్లో మూడు నౌకలపై అమెరికా జరిపిన దాడుల్లో మూడు రోజుల్లోనే ముగ్గురు భారతీయులు మరణించారు. అమెరికాకు లొంగిపోయిన మన ప్రధాని మాత్రం ఇప్పటివరకు ఈ ఘటనపై ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ఏదైనా విదేశీ శక్తి ఒక భారతీయుడిని హత్య చేసినప్పుడు ప్రధాని స్పందించాలి. కానీ, ఆయన ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరం. మన నావికుల్ని హత్య చేసిన కొద్దిరోజులకే.. అంటే వచ్చేవారమే జి7 సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో మోడీ గారు చిరునవ్వు చిందిస్తూ.. ఆలింగనం చేసుకుంటూ.. ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. కానీ చనిపోయిన ఈ ముగ్గురు భారతీయుల గురించి మాత్రం ఆయన ఒక్కమాట కూడా మాట్లాడరు. తమ ప్రాణాలను బలిగొన్న వారిని ఎదిరించే ధైర్యం గానీ, శక్తి గానీ లేని ఒక లొంగిపోయిన ప్రధానమంత్రి 'భారతమాత' బిడ్డలను రక్షించలేరు' అని మోడీ తన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో మోడీని తీవ్రంగా విమర్శించారు.

# రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

**కరీంనగర్,జూన్ 12:** రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు.

# మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నటరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుపై కీలక విచారణ జరిపింది. మీనాక్షి నటరాజన్ తరఫున కోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ బలమైన వాదనలు వినిపించారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఒక ప్రైవేట్ ఫిర్యాదుకు సంబంధించిన అంశాన్ని కోర్టు ఇంకా పరిగణనలోకి కూడా తీసుకోలేదని సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వ్యవహారంలో కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఆయన వాదించారు. రిటర్నింగ్ అధికారి చట్ట విరుద్ధంగా, అత్యంత ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను తిరస్కరించారని కోర్టుకు విన్నవించారు. అయితే, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి లాంటి తీర్పులను ఉటంకించిన ధర్మాసనం, ఎన్నికల ప్రక్రియ మధ్యలో కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై ఇప్పుడు స్టే ఇవ్వలేమని, బాధితులు ఎన్నికల అనంతరం తగిన హైకోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో మీనాక్షి నటరాజన్‌కు ప్రస్తుతానికి న్యాయపరమైన ఉపశమనం లభించనట్లయింది.

# వెంకటాపూర్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీ ఎన్నిక

**(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 12(పీపుల్స్ న్యూస్)**

వెంకటాపూర్ మండల కేంద్రంలో మండలంలోని ఉపసర్పంచ్‌ల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షుడు అంకం సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఎన్నికైన కమిటీ సభ్యులు:
మండల అధ్యక్షుడు: అన్నబోయిన రాజు (వెంకటాపూర్)
ఉపాధ్యక్షుడు: మోరె లింగస్వామి (నల్లగుంట)
ప్రధాన కార్యదర్శి: పాద్య రాజు (మల్లయ్యపల్లి)
ప్రచార కార్యదర్శి: జొన్నల రమ్య రమేష్ (లక్ష్మీపురం)
అధికార ప్రతినిధి: తవిటి లావణ్య కుమారస్వామి (రాజేశ్వర్‌రావుపల్లి)
కార్యవర్గ సభ్యులు:
జంబుల రాజమణి (బూర్గుపేట)
పులి నర్సయ్య (ఎల్లారెడ్డిపల్లి)
కొండ తిరుపతి (లక్ష్మీందేవిపేట)

ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు చింతం ప్రకాష్ రావు, జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రాజ్ కుమార్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

ఉపసర్పంచ్‌ల హక్కులు, సమస్యల పరిష్కారం మరియు గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. నూతన కమిటీ గ్రామ ప్రజల సంక్షేమం స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.



# ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షాన అండగా నిలుస్తుంది.

- పేదలకు గూడు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జీవితాల్లో కొత్త ఆశలకు నాంది.
- గ్రామీణ పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు
- శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.









**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 12 (పీపుల్స్ న్యూస్)**

ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన అండగా నిలుస్తుందని, పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామీణ పేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలకు నాంది పలుకుతున్నామని, గ్రామీణ నిరుపేద కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం మల్లంపల్లి మండలంలోని ముద్దునూరు తండ గ్రామంలో రూ.1 కోటి వ్యయంతో 30 ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత మంజూరు, శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించి, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముద్దునూరు తండ గ్రామంలో మొదటి విడతలో 6 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో పైలట్ ప్రాజెక్టు కింద 24 ఇండ్లను ఎంపిక చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే నూతన పెన్షన్ల పంపిణీ కూడా చేపడతామని తెలిపారు. స్థానిక అభివృద్ధి పనులు, గ్రామ సమస్యలను స్థానిక గ్రామపంచాయతీ సర్పంచుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి మహిళ తప్పనిసరిగా మహిళా సంఘాల్లో సభ్యురాలిగా చేరాలని, మహిళా సంఘాల ద్వారా మహిళలకు అనేక ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు అందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళలు సంఘాల్లో చేరితే ఇంట్లోనే ఒక బ్యాంక్ ఉన్నట్టేనని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చిన మంత్రి, ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు, నాణ్యమైన విద్య, మెరుగైన ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజా దర్బార్‌లో అందిన దరఖాస్తులను పరిశీలించి, వెరిఫికేషన్ అనంతరం అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ., ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిమ్‌లలో స్టెరాయిడ్ అక్రమ వినియోగం.. సీపీకి ఎమ్మెల్యే లేఖ



**హైదరాబాద్, జూన్12:** మహానగరంలోని జిమ్‌లలో అక్రమంగా స్టెరాయిడ్ ఇంజెక్షన్ల విక్రయంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగర సీపీకి ఎమ్మెల్యే రాజా సింగ్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. త్వరగా కండలు పెంచుకోవాలని యువతను కొందరు ట్రైనర్లు, కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఈ ఇంజెక్షన్ల వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమన్నారు. ఇలాంటి జిమ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నగర సీపీని గోషామహల్ ఎమ్మెల్యే కోరారు. జిమ్‌లలో అనాబలిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయం, వినియోగం వేగంగా పెరుగుతోందని రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇది యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలిపారు. స్టెరాయిడ్‌ల వాడకం వల్ల గుండె, కాలేయం, హార్మోన్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కొందరు జిమ్ నిర్వాహకులు, ట్రైనర్లు అక్రమంగా ఈ ఇంజెక్షన్ల సరఫరాలో పాల్గొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని నగర పోలీస్ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ లేఖ ద్వారా తీసుకెళ్లారు. నగరంలోని జిమ్‌లపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించాలని సీపీకి గోషా మహాల్ ఎమ్మెల్యే సూచించారు. స్టెరాయిడ్ ఇంజెక్షన్ల సరఫరా, పంపిణీ చేస్తున్న వారిని గుర్తించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే నిందితులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# గొడవలు వద్దు...రాజీలు ముద్దు

- వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే
- జీవితకాలం కొనసాగుతాయి.
- ఒక వేళ ఇంతటితో కలిసుంటాము అని ఒక
- నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసి పోతాయి.
- ఎస్ ఐ తాజుద్దీన్



**(పస్రా)గోవిందరావు పేట ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 12( పీపుల్స్ న్యూస్)**

ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ జూన్ 10 నుండి జూన్ 20 వరకు జరగనుంది. పోలీసు కేసులు, చిన్న అపరాధాలు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, రాజీపడదగిన నేరాలు, ఆస్తి వివాదాలు, వినియోగదారుల ఫిర్యాదులు ఉచితంగా, వేగంగా పరిష్కరించుకునే సువర్ణ అవకాశం ఇది. మీపై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీపడి పరిష్కరించుకోవడానికి కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయవచ్చు..రాజీపడదగిన కేసులు యాక్సిడెంట్ కేసులు కొట్టుకున్న కేసులు చీటింగ్ కేసులకు సంబంధించినంత కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు చిన్నచిన్న దొంగతనం కేసులు, ఇతర రాజీ పడ దగిన కేసులు, మొదలైనవి...ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీపడి క్లోజ్ చేసుకోవచ్చు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.. దీనికోసం ఫిర్యాదుదారు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని స్థానిక న్యాయస్థానాలు / పోలీసు స్టేషన్లకు రావాలి. అని పస్రా ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు.

# చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం

- డా అఖిల డ్యూటీ డాక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలి
- డా జగన్నాథం డెంటల్ డాక్టర్ తక్షణమే సస్పెండ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించాలి
- జిల్లా మెడికల్ అధికారి తక్షణమే స్పందించాలి
- వి సి కె రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ డిమాండ్

**చిట్యాల ప్రతినిధి జూన్ 12 (పీపుల్స్ న్యూస్)**




చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్లు వివిధ గ్రామాల్లో ఉన్న నిరుపేద ప్రజలు వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తున్న క్రమంలో ప్రజల అనారోగ్య సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వకుండా మేం చెప్పిన వైద్య మే మీరు చేసుకోవాలని అమాయకమైన ప్రజలను బెదిరిస్తూ భయాందోళనకు గురి చేస్తూ అవమానిస్తున్న అటువంటి పరిస్థితి ప్రజలు వారి సమస్యలు చెప్పు కునే అవకాశం ఇవ్వకుండా బయటకు వెళ్లిపోండని దురుసుగా మాట్లాడుతున్నటువంటి దుస్థితి అలాగే ఆసుపత్రిలో వైద్యం చేయకుండా వంద పడకల ఆసు పత్రికి పంపిస్తున్నారు చిట్యాల ప్రభుత్వ డాక్టర్స్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న టువంటి డాక్టర్ అఖిలను డాక్టర్ జగన్నాథం చేస్తున్న వ్యక్తిగత నిర్లక్ష్యాన్ని గుర్తించి వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని జిల్లా ఎమ్మెల్యే కి స్థానిక కలెక్టర్ కి తెలియజేస్తున్నాము వి సి కె విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిర్మించినటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల క్షేమాన్ని కోరుకోవలసిన డాక్టర్లే ఇలా అమాయకమైన ప్రజలను ఇబ్బంది పెట్టడం చాలా బాధాకరమని ఆయన అన్నారు గ్రామాల్లో నిరక్షరాశులుగా బ్రతుకుతూ మానసికమైన బాధలతో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకొని డాక్టర్లే దేవుళ్ళుగా భావించే ప్రజలను మానసికంగా మాటలతో హింసించడం పేషంట్లను నీచంగా చూడటం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లకి ఒక అలవాటుగా మారిపోయింది హాస్పటల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించి ప్రజలను హింసిస్తున్నటువంటి ఈ ఇద్దరు డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేసి ప్రజలకు మంచి వైద్యాన్నిచ్చి ప్రజలను ఆదుకునే డాక్టర్లను హాస్పటల్లో నియమించాలని కోరుకుంటున్నాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము స్థానిక కలెక్టర్ ఆస్పత్రిని తనిఖీ చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నాము

# వచ్చే వేసవిలోగా మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తిచేస్తాం'



**హైదరాబాద్, జూన్12:**వచ్చే ఏడాది వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం పనుల్లో వేగం పెంచింది. సాంకేతిక, హైడ్రలాజికల్ అధ్యయనాలు పూర్తి చేయడంతో పాటు సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం చేయాలని భావిస్తోంది. పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పనులను పర్యవేక్షిస్తుండటంతో కాళేశ్వరం పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొన్ని కీలకమైనవి పూర్తికాగా మరికొన్ని పరీక్షలు శరవేగంగా సాగుతున్నాయి.పూర్తి చేయాలని సీఎం ఆదేశం : కాళేశ్వరం బ్యారేజీ మరమ్మతు పనులు చకచకా సాగుతున్నాయి. గోదావరికి, ప్రాణహితకు వరద ముందుగా ప్రారంభమైతే కొన్ని పరీక్షలకు ఇబ్బంది ఉంటుందని అంతకుముందే పరీక్షలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. కుంగిన మేడిగడ్డ బ్యారేజీతో పాటు సీపేజీ సమస్యను ఎదుర్కొన్న అన్నారం, సుందిళ్ల, బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టడానికి పలు పరీక్షలను ఎన్?డీఎస్?ఏ సిఫార్సు చేసింది. పనులు జాప్యం చేయకుండా జూన్ ఆఖరులోగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాంక్రీటు సాంద్రతను తెలుసుకునేందుకు చేసే క్రాస్ హోల్ సిస్మిక్ మెథడ్ పరీక్ష కూడా ఇంకా చేయాల్సి ఉంది. ఇందుకు అవసరమైన బోర్ హోల్స్ వేసే విషయమై ప్రాజెక్టు ఇంజినీర్లు ఎన్?డీఎస్?ఏ సాయం కోరగా ఎన్?డీఎస్?ఏ కేంద్ర జల సంఘానికి లేఖ రాసింది.జూలై తొలి వారానికి అధ్యయనాలు పూర్తి : 2027 వేసవి నాటికి పునరుద్ధరణ పనులు పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని మంత్రి పరిశీలించారు. జులై తొలి వారానికి అన్ని అధ్యయనాలు పూర్తిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పనులు పూర్తి చేయాలని : ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడిషియల్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్ కమిషన ఎంక్వైరీ లాంటివి చేయించామమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తమకు రాజకీయ దురుద్దేశం లేదని మరోమారు నిరూపించడానికి ఈ బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమం మొదలు పెట్టామని వెల్లడించారు. ఎన్‌డీఎస్‌ఏ ఎన్ని టెస్టులు చేయమని చెప్పిందో వాటన్నింటినీ నిర్వహించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరులో పనులు మొదలు పెట్టి కేవలం ఒక్క వర్కింగ్ సీజన్‌నే పనులు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 వేసవి కాలంలో పనులు పూర్తి చేయాలనే టార్గెట్‌ఎట్టుకున్నామని వెల్లడించారు."ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడిషియల్ కమిషన్, నేషనల్? డ్యామ్? సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్? కమిషన్? ఎంక్వైరీ లాంటివి చేయించాం. మాకు రాజకీయ దురుద్దేశం లేదని మరోమారు నిరూపించడానికి ఈ బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమం మొదలు పెట్టాం. ఎన్?డీఎస్?ఏ అన్ని టెస్టులు చేయమని చెప్పిందో వాటన్నింటినీ నిర్వహించి ముందుకు పోతున్నాం. నవంబరు, డిసెంబరులో పనులు మొదలు పెట్టి ఒక్క వర్కింగ్? సీజన్?లోనే పనులు పూర్తి చేయాలని నిర్ణయించాం. 2027 వేసవి కాలంలో పనులు పూర్తి చేయాలనే టార్గెట్? పెట్టుకున్నాం" – ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రిరైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యం : బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలు, నిర్మాణ లోపాల కారణంగానే మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా చర్యలు చేపడుత ఎన్నామన్న ఉత్తమ్ రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## వెంచర్ అనుమతి కోసం రూ.లక్ష డిమాండ్ - ఎంపీడీఓ కుమారుడి సెటిల్‌మెంట్లు!

**మహబూబాద్ జిల్లా :** కింది స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల్లో పేరుకే మహిళలు పదవిలో ఉన్నా వారి వెనుక ఉండి నడిపిస్తుండేది మాత్రం పురుషులే ఉంటున్నారు! వీరు అక్రమాలు, అవినీతికి పాల్పడుతూ ప్రత్యక్షంగా దొరక్కుండా సామాన్యులను పీడిస్తుంటారు. తాజాగా ఇలాంటి ఓ షాడో అక్రమార్కుడు అధికారులతో పాటు ఏసీబీ రైడ్?లో పట్టుబడ్డాడు. మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయంలో ఒక



వెంచర్ అనుమతి కోసం లంచం డిమాండ్ చేసి, ఆ డబ్బులు తీసుకుంటుండగా ఎంపీడీవో, ఎంపీఓతో పాటు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఎంపీడీవో కుమారుడిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

అనుమతి కోసం రూ.లక్ష డిమాండ్ : వరంగల్ ఏసీబీ డీఎస్పీ అధికారి తెలిపిన వివరాల ఆధారంగా పడమటిగూడెం గ్రామంలో ఓ వెంచర్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల కోసం బాధితుడు నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే, ఆ వెంచర్ అనుమతి మంజూరు చేయడానికి ఎంపీడీవో పెనుగొండ రాధిక, మండల పరిషత్ అధికారి(ఎంపీఓ) కిన్నెర యాకయ్యలు సదరు బాధితుడిని లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ.లక్ష భారీ మొత్తానికి డీల్ కుదుర్చుకున్నారు. ఇందుకు ఇష్టం లేని బాధితుడు ఈ విషయమై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు.రూ.45వేలు తీసుకుంటూ : బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో ఎంపీడీవో కార్యాలయంపై రైడ్ చేశారు. బాధితుడి నుంచి ఎంపీడీఓ, ఎంపీఓలు రూ.45 వేల నగదు తీసుకుంటుండగా రెడ్? హ్యాండెడ్?గా పట్టుకున్నారు. ఇందులో ఎంపీడీవో వాటా రూ.20 వేలు, ఎంపీఓకు రూ.25 వేలుగా నిర్ణయించుకున్నారు. ఏసీబీ అధికారులు రైడ్? చేసిన అనంతరం వారి దగ్గర నుంచి డిమాండ్ చేసిన సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.ఆధిపత్య కుమారుడి అరెస్ట్ : ఈ అవినీతి భాగోతంలో ఎంపీడీవో రాధిక కుమారుడు నాగరాజు కీలక పాత్ర పోషించాడు. ఎంపీడీఓగా తన తల్లి బాధ్యత నిర్వహిస్తున్నా ఆమెకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నీ ఈయనే నిర్వహించినట్లు ఏసీబీ విచారణలో తేలింది. కార్యాలయంలో పరోక్షంగా ఇతడే పెత్తనం చెలాయిస్తుంటాడని వెల్లడైంది. లంచం డబ్బుల వసూళ్లలో కూడా ఇతనే మధ్యవర్తిత్వం వహించడంతో ఏసీబీ అధికారులు నాగరాజును కూడా అదుపులోకి తీసుకున్నారు.కోర్టు నోటీసులు జారీ చేయడంతో : హైదరాబాద్?కు చెందిన ఓ వ్యక్తి నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామ పరిధిలో 4 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. దాన్ని లేఅవుట్?గా మార్చుకునే క్రమంలో వెంచర్?లో తన స్థలం కూడా ఉందంటూ మరో వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ భూమిలో సర్వే చేపట్టారు. అందులో ఫిర్యాదుదారునికి చెందిన స్థలం లేదని తేలింది. దీంతో అతడు హైకోర్టులో రిట్? పిటిషన్ దాఖలు చేశాడు. దీంతో కోర్టు భూమి కొనుగోలు చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేసింది"భూమి కొనుగోలుదారుడికి సంబంధించి కోర్టు పంపించిన నోటీసులను పరిష్కరిస్తామంటూ ఎంపీడీఓ రాధిక, ఎంపీఓ యాకయ్య డబ్బులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రూ.30వేలు ఎంపీడీఓకు, ఎంపీఓకు రూ.25వేలు సమర్పించాడు. అయినా కూడా పరిష్కార ప్రక్రియ చేపట్టకపోవడంతో బాధితుడు అధికారులను ప్రశ్నించాడు. వారు ఇంకా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో విసిగిపోయిన బాధితుడు వరంగల్?లో ఉన్న ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, ఎంపీడీఓకు రూ.20వేలు, ఎంపీఓకు రూ.25వేలు అందిస్తూ వారిని రెడ్?హ్యాండెడ్?గా పట్టుకున్నాం.

# పట్టాల పంపిణీతో భావితరాలకు శాశ్వత భూ హక్కులు

- ◆ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.
- ◆ప్రత్యేక ప్రజా దర్బార్ ద్వారా గ్రామాలకే ప్రభుత్వ సేవలు.
- ◆భూమి,ఇండ్ల, పెన్షన్లు, సాగునీటి సమస్యలకు వేగవంత పరిష్కారం.
- ◆రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
- ◆మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క













**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 12 (పీపుల్స్ న్యూస్)**

రామచంద్రపూర్ భూములకు పట్టాల పంపిణీ ద్వారా భావితరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించనున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికే ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో మల్లంపల్లి మండలంలోని గిత్తూర్ తండా, కొడిశాలకుంట, ముద్దునూరు తండా, రామచంద్రపూర్, భూపాల్‌నగర్, శివతండ గ్రామపంచాయతీల పరిధిలోని ప్రజల నుంచి మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ప్రత్యేకంగా రామచంద్రపూర్ గ్రామ పరిధిలో సుమారు 10,600 ఎకరాల భూములకు సంబంధించిన 30 నుంచి 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.భూముల సమస్యల పరిష్కారంతో పాటు రైతులకు పూర్తి స్థాయిలో వ్యవసాయ భరోసా కల్పించేందుకు రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందించే ప్రత్యేక ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తోందని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఇళ్లులేని నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు మొదటి విడతలో ములుగు నియోజకవర్గానికి 5 వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రెండో విడతలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించేలా కార్యాచరణ కొనసాగుతోందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.సామాజిక భద్రతలో భాగంగా అర్హులైన వారికి త్వరలోనే నూతన పెన్షన్లు మంజూరు చేసి ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, మహిళా సంఘాలకు విశిష్ట గౌరవం కల్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి రంగంలో మరింతగా ఎదగడానికి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న గోదాములు మహిళా సంఘాల వీవో భవనాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ప్రభుత్వమే గ్రామాలకు వెళ్లి సమస్యలను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారం చూపించే విధానాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి దరఖాస్తును బాధ్యతగా తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రధానంగా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, భూ సమస్యలు, గ్రామస్థాయి స్థానిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. ఈ నాలుగు ప్రధాన విభాగాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రామాణిక ఫార్మాట్ రూపొందించామని, ఫిర్యాదుదారులు సంబంధిత అంశంపై వివరాలు నమోదు చేసిన వెంటనే ఎంపీడీఓ, ఎంపీఓ, తహసీల్దార్ స్థాయిలో పరిశీలన చేపడతామని చెప్పారు. జిల్లా స్థాయిలో పరిష్కారం సాధ్యమైతే వెంటనే చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం అవసరమైతే సంబంధిత శాఖల ప్రధాన కార్యాలయాలకు పంపించి త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపడతామని తెలిపారు.అంతకుముందు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామ పరిధిలోని యేసునగర్‌లో సీఆర్ఆర్ 2025-26 నిధులతో రూ.19 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి దుర్గామాత ఆలయం వరకు రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, అలాగే డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన దుర్గామాత దేవాలయ కాంపౌండ్ వాల్‌ను మంత్రి ప్రారంభించారు.

అనంతరం కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్‌తో కలిసి మెగా శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్నారు."అమ్మ మాట -- అంగన్‌వాడి బాట అంగన్‌వాడీలో పిల్లలను నమోదు చేయండి, వారి భవిష్యత్తుకు పునాది వేయండి" అనే నినాదంతో ములుగు ప్రాజెక్టు మల్లంపల్లి సెక్టార్ రామచంద్రపూర్ యేసునగర్‌లో నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు.రామచంద్రపూర్ ప్రజా దర్బార్ కార్యక్రమం అనంతరం మంత్రి అనసూయ సీతక్క అంగన్‌వాడీ పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ బొక్క సత్తిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాచో స్టార్ గోపీచంద్ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేసిన ఉస్మాన్ హుస్సేన్



**హైదరాబాద్ : జూన్ 12 (పీపుల్స్ న్యూస్)**

సినీ ప్రేక్షకుల అభిమాన హీరో, మాచో స్టార్ గోపీచంద్ జన్మదిన వేడుకలు శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ శ్రీనగర్ కాలనీలో ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్ ఇండియా దళిత సేన గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్ తన అనుచరులతో కలిసి హీరో గోపీచంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్ మాట్లాడుతూ, తెలుగు సినీ పరిశ్రమలో గోపీచంద్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని కొనియాడారు. యాక్షన్, కుటుంబ కథా చిత్రాలు, భావోద్వేగభరితమైన పాత్రల ద్వారా ప్రేక్షకుల మనసుల్లో ఆయన చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సినీ రంగంలో అనేక మంది హీరోలు ఉన్నప్పటికీ గోపీచంద్ తనదైన నటన, వ్యక్తిత్వంతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.

యువతను ఆకట్టుకునే చిత్రాలతో పాటు, కుటుంబ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ఎన్నో విజయవంతమైన సినిమాల్లో గోపీచంద్ నటించారని ఉస్మాన్ తెలిపారు. జన్మదిన సందర్భంగా ఆయనను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో గోపీచంద్‌కు లక్షలాది మంది అభిమానులు ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలి.

- పాఠశాలల పునఃప్రారంభానికి ముందే హాస్టళ్లలో పరిశుభ్రత, భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి.
- విద్యార్థుల భద్రత కోసం మెగా శానిటేషన్ కార్యక్రమం.
- డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి
- సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 12 (పీపుల్స్ న్యూస్)**
పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని, పాఠశాలల పునఃప్రారంభానికి ముందే హాస్టళ్లలో పరిశుభ్రత, భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని, విద్యార్థుల భద్రత కోసం మెగా శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహంలో నిర్వహించిన శానిటేషన్ డ్రైవ్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి పాల్గొని వసతి గృహంలోని గదులను పరిశీలించారు. అనంతరం ములుగు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి క్రిటికల్ కేర్ విభాగము లోని, డయాలసిస్ యూనిట్, ఎమర్జెన్సీ వార్డు లను మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాల్లో మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలు, వసతి గృహాలకు చేరుకునే ముందు వసతి గదులు, తరగతి గదులు, వంటశాలలు, హాస్టళ్ల పరిసరాలు పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెలవుల సమయంలో మూసివున్న భవనాల్లో పాములు, తేళ్లు, జెర్రులు వంటి ప్రమాదకర జీవులు చేరే అవకాశం ఉన్నందున పిల్లల భద్రత దృష్ట్యా స్కూల్ రీఓపెనింగ్‌కు ముందే ప్రత్యేక మెగా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఈఓ, హాస్టల్ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మెగా శానిటేషన్ కార్యక్రమానికి అవసరమైన సూచనలు జారీ చేశామని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. పిల్లలు వచ్చిన తర్వాత ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తే విద్యార్థులకు మరింత సురక్షిత వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా నిర్మాణంలో ఉన్న డయాలసిస్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వికాస్ మీనా, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, సూపరిండెంట్ చంద్రశేఖర్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, స్థానిక కాన్సిలర్లు, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కో ఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చిట్టీల నిర్వహణ కేసులో ఒకరి అరెస్ట్.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 12 (పీపుల్స్ న్యూస్) :**
అక్రమంగా చిట్టీలు నిర్వహిస్తూ, ప్రజలను మోసం చేసిన ఒక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం....... రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మోతీరామ్ ( 30 ) నగరంలోని చాక్నావాడి లో నివాసం ఉంటూ బేగంబజార్‌లో డ్రై ఫ్రూట్స్ వ్యాపారం చేస్తుంటాడు అయితే బాధితుడి గౌతమ్ చంద్ సోలంతో పాటు ఇతర వ్యక్తుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, అక్రమంగా చిట్ ఫండ్స్ నిర్వహిస్తూ వారిని నమ్మకద్రోహంతో మోసగించా డు. మోతీరామ్ నిర్వహించే చిట్ ఫండ్‌లో చేరి, 9 నెలల తర్వాత చిట్టీ డబ్బులు చెల్లిస్తామనే నమ్మకంతో 20 నెలల పాటు మొత్తం రూ. 2,00,000/- చెల్లించారు. చిట్టీ కాలపరిమితి ముగిసిన తర్వాత, బాధితుడు తన నిధుల కోసం పదే పదే డిమాండ్ చేసినప్పటికీ, మోతీరామ్ రావాల్సిన రూ. 2,25,000/- మొత్తాన్ని తిరిగి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ, గత నెల 31 న పూర్తిగా నిరాకరించాడు. అదే చిట్టీలో పింటూ కుమార్ అనే మరో చందాదారుడు కూడా రూ. 2,00,000/- చెల్లించి ఇదే విధంగా మోసపోయినట్లు విచారణలో తేలింది. దీంతో బాధితుడు చిట్టీ సొమ్మును ఉద్దేశపూర్వకంగా ఇవ్వకుండా మోసం చేసిన మోతీరామ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోషామహల్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా గోషామహల్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె. లక్ష్మయ్య చిట్ ఫండ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, నిందితుడు తన నివాసంలో ఉన్నట్లు గోషామహల్ పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు నిందితుడి నివాసానికి చేరుకుని, అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 11న రాత్రి 20:20 గంటలకు నిందితుడిని అధికారికంగా అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. మోతీరామ్ నిర్వహించిన చిట్టీ పథకాలలో చేరి ఎవరైనా నష్టపోయి ఉంటే లేదా ఈ లావాదేవీలకు సంబంధించిన సమాచారం ఎవరి వద్దనైనా ఉంటే, వారు తగిన ఆధారాలు , పత్రాలతో గోషామహల్ పోలీస్ స్టేషన్, హైదరాబాద్‌ను సంప్రదించి దర్యాప్తుకు సహకరించాల్సిందిగా కోరారు. హైదరాబాద్ సిటీ గోల్కొండ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో, గోషామహల్ డివిజన్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి మార్గదర్శకత్వంలో గోషామహల్ పోలీస్ బృందం ఎంతో శ్రమించి నిందితుడిని పట్టుకుంది. ఈ బృందంలో సీఐ బి. శ్రవణ్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది హరిద్వార్ సింగ్ లు న్నారు.

# ప్రతి బ్యాంకు ఉద్యోగి కూడా సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**- నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్.**








**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 12 (పీపుల్స్ న్యూస్) :**
ప్రతి బ్యాంకు ఉద్యోగి కూడా సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ హాజరుకాగా, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, బ్యాంక్ ఆఫ్ బరోడా ఈడీ బీనా వహీద్, జోనల్ హెడ్ సుధాకర్ , వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. బ్యాంకు ఉద్యోగులకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు వివిధ భాషల్లో రూపొందించిన ఒక ప్రత్యేక బ్రోచర్‌ను హైదరాబాద్ సీపీ ఆవిష్కరించారు. తాము ప్రజల సొమ్ముకు రక్షకులమనే బాధ్యతను ఎట్టిపరిస్థితుల్లోనూ మర్చిపోవద్దని బ్యాంకు సిబ్బందికి గుర్తుచేశారు. సైబర్ నేరాలను అరికట్టడం అనేది కేవలం పోలీసుల బాధ్యతే కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. ప్రతి బ్యాంకు ఉద్యోగి తమ బ్రాంచ్‌లో 'జీరో మ్యూల్ అకౌంట్ ఛాలెంజ్', 'సేఫ్ కస్టమర్ ఛాలెంజ్'లను ఖచ్చితంగా పాటించాలని కోరారు. తమ బ్రాంచ్ కస్టమర్లలో ఒక్కరు కూడా సైబర్ నేరాల బారిన పడకూడదనే విషయాన్ని ఒక లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' ద్వారా సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకున్నామని, అయితే ఆయా కేసుల దర్యాప్తులో చాలా మంది బ్యాంకు ఉద్యోగులకు సైబర్ నేరాలపై కనీస అవగాహన లేదని తేలిందని గుర్తుచేశారు. కొత్తగా బ్యాంక్ ఖాతాలు తెరవడంలో చూపిస్తున్న శ్రద్ధను, సైబర్ నేరాల బాధితుల విషయంలో చూపించడం లేదన్నారు. కనీసం ఒక్క సైబర్ బాధితుడు కూడా లేని బ్రాంచ్ ఉద్యోగులను గుర్తించి, వారికి పురస్కారాలు అందించి ప్రోత్సహించాలని సూచించారు.

# ఈ నెల 13 నుండి 15 వరకు ట్రాఫిక్ మళ్లింపులు.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 12 (పీపుల్స్ న్యూస్) :** అశోక్ నగర్ లోని అర్వింద్ నగర్ వద్ద హుస్సేన్ సాగర్ సర్ ప్లస్ నాలా (అదనపు నీటి కాలువ) పై ఉన్న పాత వంతెనను కూల్చివేసి, నూతన స్లాబ్ నిర్మాణం కోసం గిర్డర్లను అమర్చే పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13 నుండి 15 వరకు సదరు ప్రాంతంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్మాణ పనుల కారణంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు కలగకుండా, ట్రాఫిక్ సజావుగా సాగేలా చూసేందుకు చిక్కడపల్లి , గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని అశోక్ నగర్ ఎక్స్ రోడ్ నుండి ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వరకు ఈ క్రింది విధంగా ట్రాఫిక్ మళ్లింపులను అమలు చేయడం జరుగుతుంద న్నారు. వాహనదారులు ఇబ్బందులను నివారించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాల్సి ందిగా కోరారు. చిక్కడపల్లి ట్రాఫిక్ పి.ఎస్ పరిధిలో ఈ నెల 13 నుండి 15 వరకు - 24 గంటలు అమలులో ఉంటాయన్నారు. హిమాయత్ నగర్ స్ట్రీట్ నెం. 9 నుండి ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే ట్రాఫిక్ ఈ వాహనాలను ఇందిరా పార్క్ వైపు నేరుగా అనుమతి ంచరు. వీటిని అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద (స్ట్రెయిట్ గా) సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ అశోక్ నగర్ -- బాకారం బ్రిడ్జ్ -- ఎల్ఐసీ కాలనీ -- బండ్లమైసమ్మ ఎక్స్ రోడ్ -- ధర్నా చౌక్ మార్గ్ మీదుగా ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు మళ్లిస్తారన్నారు. ఆర్టీసీ ఎక్స్ రోడ్ నుండి ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే ట్రాఫిక్: ఈ వాహనాలను ఇందిరా పార్క్ వైపు అనుమతించరు. వీటిని అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద (కుడి వైపునకు) కవాడిగూడ -- బాకారం బ్రిడ్జ్ -- ఎల్ఐసీ కాలనీ -- బండ్లమైసమ్మ ఎక్స్ రోడ్ -- ధర్నా చౌక్ మార్గ్ మీదుగా ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు మళ్లిస్తారన్నారు. బాకారం, ఆర్సీ రెడ్డి లేన్ నుండి ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే ట్రాఫిక్: ఈ వాహనాలను ఇందిరా పార్క్ వైపు అనుమతించరు. వీటిని అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద స్ట్రీట్ నెం. 9, సూరజ్ నగర్ నాలా బ్రిడ్జ్, దోమలగూడ టి జంక్షన్ మీదుగా కుడి వైపునకు ఇందిరా పార్క్ లేదా హిమాయత్‌నగర్ వై జంక్షన్ వైపు మళ్లిస్తారన్నారు. గాంధీనగర్ ట్రాఫిక్ పి.ఎస్ పరిధిలో రాత్రి 11:00 గంటల నుండి ఉదయం 05:00 గంటల మధ్య అమలులో ఉంటాయన్నారు. కట్టమైసమ్మ నుండి అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే ట్రాఫిక్: ఈ వాహనాలను అశోక్ నగర్ వైపు అనుమతించరు. వీటిని ఇందిరా పార్క్ వద్ద బండ్లమైసమ్మ, ఎల్ఐసీ కాలనీ, బాకారం బ్రిడ్జ్ వైపు మళ్లిస్తారు. ధర్నా చౌక్ నుండి అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే ట్రాఫిక్: ఈ వాహనాలను అనుమతించరు. వీటిని ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వద్ద ఎ.వి. కాలేజ్ దోమలగూడ లేన్ వైపు మళ్లిస్తారు. ఎ.వి. కాలేజ్ దోమలగూడ లేన్ నుండి అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే ట్రాఫిక్: ఈ వాహనాలను అనుమతించరు. వీటిని ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వద్ద బండ్లమైసమ్మ, ఎల్ఐసీ కాలనీ మరియు బాకారం బ్రిడ్జ్ వైపు మళ్లిస్తారు. నగర పౌరులు/వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిందిగా లేదా సదరు మార్గాలలో ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి ందిగా కోరారు. తాజా ట్రాఫిక్ అప్‌డేట్ల కోసం మా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ (facebook.com/HYDTP) , ఎక్స్ (ట్విట్టర్) హ్యాం డిల్ (ఏన్ఖ్యూ) లను అనుసరించవచ్చు. ప్రయాణ సమయాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సహాయం కొరకు మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నెంబర్: 9010203626 ను సంప్రదించగలరు.

# జిమ్‌లలో స్టెరాయిడ్ అక్రమ వినియోగం.. సీపీకి ఎమ్మెల్యే లేఖ



**హైదరాబాద్, జూన్12:** మహానగరంలోని జిమ్‌లలో అక్రమంగా స్టెరాయిడ్ ఇంజెక్షన్ల విక్రయంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగర సీపీకి ఎమ్మెల్యే రాజా సింగ్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. త్వరగా కండలు పెంచుకోవాలని యువతను కొందరు ట్రైనర్లు, కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఈ ఇంజెక్షన్ల వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమన్నారు. ఇలాంటి జిమ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నగర సీపీని గోషామహల్ ఎమ్మెల్యే కోరారు. జిమ్‌లలో అనాబాలిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయం, వినియోగం వేగంగా పెరుగుతోందని రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇది యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలిపారు. స్టెరాయిడ్‌ల వాడకం వల్ల గుండె, కాలేయం, హార్మోన్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కొందరు జిమ్ నిర్వాహకులు, ట్రైనర్లు అక్రమంగా ఈ ఇంజెక్షన్ల సరఫరాలో పాల్గొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని నగర పోలీస్ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ లేఖ ద్వారా తీసుకెళ్లారు. నగరంలోని జిమ్‌లపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించాలని సీపీకి గోషా మహల్ ఎమ్మెల్యే సూచించారు. స్టెరాయిడ్ ఇంజెక్షన్ల సరఫరా, పంపిణీ చేస్తున్న వారిని గుర్తించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే నిందితులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# అమ్మ పేరుతో మొక్క నాటండి

**- జిల్లా కలెక్టర్ డా. సత్యశారద**




**వరంగల్, జూన్ 12** తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఏక్ పెడ్ మా కే నామ్ జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డా. సత్యశారద ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి యు. సుజన్ తేజ, డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు, యన్ జి సి జిల్లా కోఆర్డినేటర్ డా. కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల కుటుంబాలకు రూ.38 లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కుల అందజేత






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 12 (పీపుల్స్ న్యూస్) :** విధి నిర్వహణలో ఉంటూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు హోంగార్డుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.38 లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కులను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అందజేశారు. బషీర్‌బాగ్‌లోని సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న హోంగార్డులు సయ్యద్ హుస్సేన్, సింహగిరి ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో మరణించారు. సయ్యద్ హుస్సేన్ నీటిలో మునిగి చనిపోగా.. సింహగిరి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. హోంగార్డుల వేతన ఖాతాలకు ప్రమాద బీమా కవరేజీ ఉండటంతో.. యాక్సిస్ బ్యాంక్ వారికి ప్రమాద బీమాను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో బ్యాంక్, పోలీస్ అధికారులతో కలిసి రూ.38 లక్షల చొప్పున చెక్కులను సయ్యద్ హుస్సేన్ భార్య రేష్మా బేగం, సింహగిరి భార్య భవానీకి సీపీ వీసీ సజ్జనర్, అందజేశారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జె. రవీంద్రనాథ్, వైస్ ప్రెసిడెంట్లు రవీందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ నాయుడు, సీనియర్ మేనేజర్లు ప్రభాకర రావు అల్లు, వినోద్ కుమార్ ఎల్, డీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఆర్. వెంకటేశ్వర్లు, అదనపు డీసీపీ భాస్కర్, ఏసీపీలు భాస్కర్, కృష్ణ, ఆర్ఐ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కఠిన చర్యలు అవసరం

**- ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్**



**నర్సంపేట, జూన్ 12**
ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి చిన్నారికి విద్య, ఆటపాటలు, సురక్షిత బాల్యం హక్కులుగా లభించాలని అన్నారు. బాల కార్మికులను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి చేతిలో పుస్తకం ఉండేలా సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మొహర్రం ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం

**- ప్రశాంత వాతావరణంలో**
**ఊరేగింపునకు సీపీ వీసీ సజ్జనర్ పిలుపు.**









**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 12 (పీపుల్స్ న్యూస్):** పవిత్ర మొహర్రం మాసంలో అషూరా సందర్భంగా షియా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే చారిత్రాత్మక బీబీ-కా-ఆలం మాతం ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ పిలుపునిచ్చారు. ఈ సాంప్రదాయక ఊరేగింపు మార్గంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని ఆయన వెల్లడించారు. హైదరాబాద్‌లోని సాలర్ జంగ్ మ్యూజియం ఆడిటోరియంలో శుక్రవారం మొహర్రం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో షియా కమ్యూనిటీ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఊరేగింపు డబీర్‌పురాలోని బీబీ-కా-ఆలం అషూర్ ఖానా నుండి ప్రారంభమై ఎత్తేబార్ చౌక్, కోట్ల అలిజా, పంజేశా, మీరాలం మండి, చార్మినార్, గుల్జార్ హౌస్, పురానీ హవేలీ, దారుషిఫా మీదుగా సాగి చాదర్‌ఘాట్‌లోని మజీద్-ఎ-ఇలాహి వద్ద ముగుస్తుందని వివరించారు. ఊరేగింపునకు వచ్చే వారిని దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను అమలు చేయడంతో పాటు, తగిన వాహన పార్కింగ్ సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో పాటు అదనపు పోలీస్ ప్లాటూన్లను మోహరిస్తున్నామన్నారు. మహిళల రక్షణ కొరకు షీ టీమ్స్, టాస్క్ ఫోర్స్ బృందాలతో నిరంతరం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఊరేగింపు సజావుగా సాగేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఊరేగింపులో పాల్గొనే ఏనుగు భద్రత, సంరక్షణపై ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు. ఊరేగింపునకు ముందే ఏనుగును నగరానికి తీసుకువచ్చి తగిన విశ్రాంతి కల్పించాలని అధికారులకు సూచించారు. ఊరేగింపు సమయంలో ఏనుగు చుట్టూ తగినంత బఫర్ జోన్ ఉండేలా చూడాలని, ప్రజలు దానికి సమీపంలోకి రాకుండా వాలంటీర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా జూలాజికల్ పార్క్ ఆధ్వర్యంలో ఒక పశువైద్య బృందాన్ని, ట్రాంక్విలైజర్ ను అందుబాటులో ఉంచాలని కోరారు. మొత్తం ఊరేగింపు మార్గాన్ని సీసీ కెమెరాల ద్వారా బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలీస్, ఇతర ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులు ఉమ్మడిగా నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. షియా కమ్యూనిటీ ప్రతినిధులు లేవనెత్తిన రోడ్ల మరమ్మతులు, విద్యుత్ వైర్ల క్రమబద్ధీకరణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం తదితర సమస్యలను జి.హెచ్.ఎం.సి, జలమండలి, విద్యుత్ శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కోఆర్డినేషన్ మీటింగ్ లో ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, ఎమ్మెల్యేలు మీర్ జుల్ఫికర్ అలీ, జాఫర్ హుస్సేన్ మెహరాజ్, అహ్మద్ బిన్ అబుద్దుల్లా బలాలతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు అడిషనల్ సీపీ లా అండ్ ఆర్డర్ తఫ్సీర్ ఇక్బాల్, , జాయింట్ సీపీలు.డి.జోయల్ డెవిస్, ఎన్. శ్వేత, చార్మినార్ జోన్ డీసీపీ ఖారే కిరణ్ ప్రభాకర్, డీసీపీ ట్రాఫిక్-2 శ్రీ రాహుల్ హెగ్డే, ఐపీఎస్, డీసీపీ కార్ హెడ్ క్వార్టర్స్ శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు, ఐపీఎస్, జి.హెచ్.ఎం.సి జోనల్ కమిషనర్ శ్రీ సత్యనారాయణ, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీ ఎమ్. లక్ష్మణ్, విద్యుత్ శాఖ ఎస్ఈ సౌత్ శ్రీ ఎమ్. శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీ మనోహర్, వాటర్ బోర్డ్ ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీ ప్రభు, జూ పార్క్ డీడీ వెటర్నరీ శ్రీ హకీమ్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వెంకన్న, ప్రముఖ మత పెద్దలు మౌలానా ఫరిస్తా, మౌలానా వహీబుద్దీన్ హైదర్ జఫరీ, మార్కజి అంజుమాన్ కమిటీ నుంచి నజఫ్ అలీ షౌకత్, ముస్తాబా ముసావి, సున్ని కమ్యూనిటీ బీబీ కా అలవా, ముజావార్ నుంచి శ్రీ ఎజాజ్, బీబీ కా అలవా అలంబర్దార్ నుంచి శ్రీ షబ్బీర్ హసన్ రజ్వి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అసంతృప్తితో వ్యవసాయ శాఖపై ఒత్తిడి.శాఖ మార్పు కోరినట్లు ప్రచారం



**హైదరాబాద్, జూన్ 12**
రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న వరి కొనుగోళ్లు, రుణమాఫీ, పంటల బీమా, నష్టపరిహారం వంటి సమస్యల నేపథ్యంలో వ్యవసాయ శాఖపై ఒత్తిడి పెరిగినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, గన్నీ సంచుల కొరత, మిల్లర్ల నిర్లక్ష్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు మంత్రివర్గ విస్తరణలో శాఖ మార్పు కోరినట్లు ప్రచారం సాగుతోంది. రైతుల నుంచి వస్తున్న అసంతృప్తి, క్షేత్రస్థాయిలో పెరుగుతున్న ఒత్తిడి కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇదే సమయంలో ప్రతిపక్షాలు రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తుండగా, ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేస్తోంది.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదును బహిష్కరించాలి

**- కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్**



**హుజూరాబాద్, జూన్ 12** బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని గ్రామ గ్రామాన ప్రజలు బహి ష్కరించాలని కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ పిలుపునిచ్చారు. హుజూరా బాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ఏమి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పెరిగాయని, అధికారులను, వ్యాపారులను వేధించే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారని,సభ్యత్వ నమోదు కార్యక్రమాలకు ప్రజలు దూరంగా ఉండాలని తిప్పారపు సంపత్ కోరారు.

# ముగిసిన సైబరాబాద్ ప్రెస్ , పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్--2026

**- అద్భుత విజయాన్ని సాధించిన పోలీస్ హంటర్స్ జట్టు**
**- 180 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నరేష్**










**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 12 (పీపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సైబరాబాద్ ప్రెస్ ఒ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్--2026 శుక్రవారం విజయవంతంగా ముగిసింది. పోలీసు సిబ్బంది , మీడియా ప్రతినిధుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహించారు. టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ హంటర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పోలీస్ హంటర్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో 224 పరుగులు చేసింది. జట్టు తరపున అద్వైత్ దూకుడైన బ్యాటింగ్‌తో 92 పరుగులు సాధించి జట్టు భారీ స్కోరు నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన క్రైమ్ వారియర్స్ జట్టు పోలీస్ హంటర్స్ బౌలర్ల ధాటికి 73 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో పోలీస్ హంటర్స్ జట్టు ఘన విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన అద్వైత్ 92 పరుగులు చేయడంతో పాటు 2 వికెట్లు కూడా తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నారు. టోర్నమెంట్ మొత్తం 180 పరుగులు సాధించిన పోలీస్ హంటర్స్ ప్లేయర్ నరేష్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత అవార్డులు అందజేసి అభినందించారు. క్రీడా స్ఫూర్తితో పాల్గొన్న అన్ని జట్లను ప్రశంసించారు.అనంతరం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, పోలీసు శాఖ ఉద్యోగం అయినా, మీడియా ఉద్యోగం అయినా నిరంతర ఒత్తిడితో కూడుకున్నవేనని, రాత్రి వేళల్లో కూడా విధుల నిర్వర్తిస్తూ ఉంటారని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో పనిచేస్తున్న రెండు వర్గాల మధ్య పరస్పర అవగాహన, స్నేహపూర్వక వాతావరణం మరింత బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఈ ప్రెస్ ఒ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్‌ను నిర్వహించామని తెలిపారు. మూడు రోజుల పాటు సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 10 జట్లతో నిర్వహించిన ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన అధికారులు, నిర్వాహకులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరినీ హృదయపూర్వకంగా అభినందించారు. మీడియా ప్రతినిధుల కోరిక మేరకే ఈ క్రికెట్ లీగ్‌ను నిర్వహించామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ బ్యాడ్మింటన్ వంటి ఇతర క్రీడా పోటీలను కూడా నిర్వహిస్తామని సీపీ తెలిపారు. పోలీసు--మీడియా సంబంధాలను మరింత బలోపేతం చేసే వేదికగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ డా. ఎం. రమేష్‌తో పాటు అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్, ఎస్బీ డీసీపీ సుధీంద్ర, హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హను ంతరావు, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీలు హనుమ ంతరావు,షమీర్,ఆర్ఐలుపోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బడిలోనే ..దేశ భవిష్యత్‌కు పునాది !

విద్యావైద్యమే పేదరిక నిర్మూలనకు సామాజిక పురోభివృద్ధికి దోహదపడతాయని సిఎం రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్‌లో చెప్పిన మాటలు అక్షర సత్యాలు. కులరహిత సమాజానికి ఇది దోహదపడుతుందని కూడా అభిప్రాయపడ్డారు. అయితే ఇది ఎంతవరకు ఆచరణ చేస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకునే సమయం వచ్చింది. స్కూళ్లు తెరవబోతున్నారు. గత రెండున్నరేళ్ళుగా స్కూళ్లను ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలి. వసతి గృహాలు మృత్యుకుహారాలుగా మారాయి. యంగ్ ఇండియా స్కూళ్లు అంటూ ఊదర గొట్టడం కాకుండా ఉన్న స్కూళ్లను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ యంగ్ ఇండియా స్కూళ్లు కావాలనుకుంటే..వాటితో పాటు ఉన్న స్కూళ్లను బలోపతేం చేయాలి. స్కూళ్లను హాస్టళ్లను అనుసంధానించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దీనిగురించి పట్టించుకోవడం లేదు. పాఠశాలల తో వసతిగృహాలను అనుసంధానించి, సకల సౌకర్యాలు కలిగిస్తే...సిఎం రేవంత్ కోరుకున్న కులరహిత విద్యావిధానం సాధ్యమవుతుంది. అందుకు పెద్దగా పెట్టుబడులు అవసరం లేదు. ఇప్పుడు ఖర్చు చేస్తున్న బడ్జెట్‌లోనే కలెక్టర్లకు ఈ పని అప్పగించి పర్యవేక్షిస్తే సత్వర విజయం సాధించవచ్చు. ఎందుకంటే...స్వేచ్ఛా వాతావరణంలో ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాలలు పనిలో బందీ అవుతున్నారు. అక్షరాలు దిద్దాల్సిన సమయంలో పత్తి చేలలో పనిచేస్తున్నారు. పుస్తకాల సంచీతో బడికి వెళ్లాల్సిన వారు హోటళ్లు, మెకానిక్ షెడ్లలో కార్మికులుగా మారుతున్నారు.. అక్షరాలు దిద్దాల్సిన చేతులతో బట్టీల్లో ఇటుకలను మోస్తున్నారు. అందుకు తల్లిదండ్రుల పేదరికమే ప్రధాన కారణం. చదువు ప్రాధాన్యంపై వారికి అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత ఇతర కారణాలని చెప్పవచ్చు. పేదరికం బాలల పాలిట శాపంగా మారకుండా ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించే బాధ్యత గ్రామాలకు అప్పగించాలి. సర్పంచ్‌లను ఇందుకు బాధ్యులను చేయాలి. ఆర్థిక స్థోమత లేక,కుటుంబ పోషణ భారమై తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి బదులు పనులకు పంపిస్తున్నారు. కొందరు గొర్రెలు, పశువుల కాపరులుగా మారుతున్నారు. మరికొందరు బాలలు యాచకులుగా వీధుల్లో కనిపించడం ఆవేదన కలిగిస్తోంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఎన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పూర్తిస్థాయి ఫలితాలు సాధ్యం కావడం లేదు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇటుక బట్టీల్లో బాలలు కూలీలుగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల రిజిస్టర్‌లో పేర్లు ఉన్నా.. బాలలు మాత్రం పత్తిచేలల్లో, ఇటుకల బట్టీల్లో పని చేస్తుంటారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఇలా వందలాది మంది బాల కార్మికులను గుర్తించారు. ఈ క్రమంలో మళ్లీ స్కూళ్లు తెవరబోతున్న క్రమంలో పిల్లల సంఖ్య పెంచాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఒక ప్రణాళిక లేకపోవడం వల్ల వారు పాఠశాల వరకు రాలేకపోతున్నారు. పిల్లలకు ఉచితంగా భోజనం కల్పిస్తున్నా ఆకర్శించలేకపోతున్నారు. ఇందుకోసం గ్రామస్థాయిలో సర్వే చేయిలి. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలి. ఎందుకంటే దేశ భవిష్యత్ పాఠశాల నుంచే మొదలవుతుంది. ఆరోగ్యకరమైన సమాజం కావాలంటే చదువు కావాలన్న సంకల్పాన్ని నెరవేర్చడం అవసరం. ఇందుకోసం ప్రణాళిక అవసరం. వసతి గృహాల్లో వసతులు లేవు. అలాంటి వాటిని నడిపే బదులు గ్రామాల్లోనే తల్లిదండ్రుల వద్ద పిల్లలను అప్పగించి, స్కూళ్లకు పంపడం నేర్పించాలి. స్కూళ్లో పెన్సిల్ మొదలు, పుస్తకాలు బట్టలు, ఫీజులు ఉచితం చేయాలి. కులమతాలకు అతీతంగా చేసి మంచి భోజన వసతులు స్కూళ్లలోనే కల్పించాలి. అప్పుడు పిల్లలు ఇంటినుంచే స్కూళ్లకు వచ్చేందుకు ఇష్టపడతారు. తల్లిదండ్రులు కూడా ఇందుకు ఒప్పుకుంటారు. ఇది పెద్దగా బడ్జెట్‌తో కూడుకున్న పనికాదు. ఇప్పుడు హాస్టళ్లకు పెడుతున్న ఖర్చుతో దీనిని నెరవేర్చవచ్చు. ఇలా చేస్తే వారే రేపటి పౌరులుగా తయారవుతారు. మనం నేర్పిన నడవడిక, మనం తీర్చిదిద్దిన అక్షరాలు వారి జీవిత గమ్యానికి బాటలు వేస్తాయి. పిల్లలు ఎలా ఎదిగాలి, ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలి. సమాజాభివృద్ధికి ఉపయోగపడే వ్యక్తిత్వ వికాసాన్ని పిల్లలు పుణికి పుచ్చుకునేలా



బడిలోనే పునాది వేయాల్సి ఉంటుంది. గత అనుభవాలను మననం చేసుకుంటూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ బడి పట్ల సమాజానికి నమ్మకం కలిగేటట్లు కార్యాచరణ సిద్దం చేస్తే మంచిది. ఇందుకు తల్లిదండ్రులను, గ్రామంలో పెద్దలను పలకరిస్తే బోలెడు సమాచారం చెబుతారు.

ప్రభుత్వ బడి బాగా నడుస్తుందంటే మన సమాజం బాగుపడ్డట్లుగానే భావించాలి. ఎందుకంటే ఇప్పటికీ ఇంకా ప్రభుత్వ బడి పట్ల నమ్మకం కలిగిన తల్లిదండ్రులు ఈ సమాజంలో ఉన్నారు. వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాలుగు అక్షరాలు, నైతిక విలువలు నేర్పే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాల్సిందే. ఆటంకాలు ఎన్నొచ్చినా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను తిప్పినా.. పిల్లలకు తగు న్యాయం చేయటం కూడా ఉపాధ్యాయుల బాధ్యత. అలాగే పిల్లలకు బోధన చేసే ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు బడిలో పిల్లలకు బోధన మాత్రమే చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. పాస్ టార్గెట్లు పెట్టడం వల్ల పిల్లలలో సృజనాత్మకత దెబ్బ తింటుంది. బట్టీయ పద్ధతి వల్ల సృజనాత్మకంగా ఆలోచించటం మరచి భవిష్యత్తు అంతా ఎదుటి వాళ్ళ మీద ఆధారపడటం తప్ప తనంతట తను బతకడం అలవాటు లేని పరిస్థితులలోకి నెట్టివేయ బడతారు. ఇవన్నీ అధిగమించాలంటే ప్రభుత్వ సంకల్పమే ముఖ్యం. నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పిన అంశాలను ఆచరణలో పెట్టాలి. అందుకు అనుగుణంగా ముందు రాష్ట్రంలోని పాఠశాలల పరిస్థితులను తెలుసుకుని వాటిని బాగు చేయాలి. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపగలిగేలా పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీని కూడా అరికట్టాలి. లక్షల్లో ఫీజులు కట్టడం కోసం తల్లిదండ్రులు నానా యాతన పడుతున్నారు. ఇది తప్పాలంటే ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి. అందుకు సంకల్పం ఉంటే మార్పు సాధ్యమే.

## హెచ్-1బీ వీసా ఫీజు పెంపు వ్యవహారం

**• బోస్టన్ కోర్టు తీర్పుపై సవాల్ చేయనున్న న్యాయశాఖ**




**వాషింగ్టన్,జూన్12:** హెచ్-1బీ వీసా ఫీజు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అస్సలు వెనక్కి తగ్గేది లేదని తేల్చారు. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేసేందుకు అమెరికా న్యాయశాఖ చర్యలు చేపట్టింది. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే, దీన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమొక్రటిక్ నేతలు ఉన్న రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈ క్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. దీంతో పలు కంపెనీలకు ఊరట లభించనట్లయ్యింది. ఈ నేపథ్యంలోనే ఫెడరల్ కోర్టు తీర్పును అప్పీల్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ అమెరికా న్యాయశాఖ నోటీసు దాఖలు చేసింది. ట్రంప్ యంత్రాంగం తాజా చర్యలతో ఈ అంశం మరికొన్ని నెలల పాటు న్యాయస్థానాల్లో మగ్గనుంది. దీంతో ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్లేని భావిస్తున్నారు.

## మామిడిపల్లు అక్కా చెల్లెళ్ల మృతి ఘటన

### సమగ్ర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,జూన్12:** మామిడి పండ్లు తిని అక్కాచెల్లెళ్ల మృతి ఘటనపై నారాయణగూడ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. మామిడి పండ్లు తిని భువనేశ్వరి(17), సంధ్య(10) తీవ్ర అస్వస్థకు గురై.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. కర్ణాటక బీదర్ వాసులు వైజినాథ్, ఇందుమతి దంపతులు కొన్నాళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. ఇందుమతి బంధువు రేణుక ఈనెల జలమండలి వద్ద రెండు కేజీల మామిడి పండ్లను కొనుగోలు చేసింది. ఆ పండ్లను ఇందుమతి, ఆమె నలుగురు కుమార్తెలు తిన్నారు. ఆపై వారంతా వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు. చికిత్స పొందుతూ అక్కాచెల్లెళ్లు భువనేశ్వరి(17), సంధ్య(10) మృతి చెందగా.. మిగిలిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి మామిడి పండ్లు తొందరగా మగ్గేందుకు వినియోగించే రసాయనాలు కారణమా?... లేక ఇతర పదార్థాల వల్ల జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, వైద్యుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఫుడ్, ఫ్రూట్ నమూనాలను సేకరించిన అధికారులు.. పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. గత నెలలో ఛత్తీస్‌గఢ్ జాంజ్ గిరి-చంపా జిల్లాలో పుచ్చకాయ తిని 15 ఏళ్ల బాలుడు మరణించగా, మరో ముగ్గురు పిల్లలు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో వరుస ఘటనలతో మామిడి పండ్లు, పుచ్చకాయలు కొనాలంటే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో సమగ్ర దర్యాప్తు చేపట్టామని కమిషనర్ సజ్జన్నార్ తెలిపారు.

## సర్వే నెం. 79లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న వ్యక్తి పై కేసు నమోదు




ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్.

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 12 (పీపుల్స్ న్యూస్) :** గాజులరామారం గ్రామం సర్వే నెం. 79లోని ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై జీడిమెట్ల పోలీసులు భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం..... నెహ్రూ నగర్ కి చెందిన ఫిరోజ్ ఖాన్ ఈనెల 11న రెవెన్యూ అధికారులు ఆ అక్రమ నిర్మాణాన్ని తొలగించడానికి/కూల్చివేయడానికి స్థలానికి వెళ్లగా, నిందితుడు అధికారుల విధులకు ఆటంకం కలిగించాడు. అంతేకాకుండా అధికారులను బెదిరించాడని, అనధికార నిర్మాణాన్ని కూల్చివేస్తే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడని ఆరోపించారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ అధికారులను వారి అధికారిక విధుల నిర్వహణలో బెదిరించి, ఆటంకం కలిగించాడని కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు.

## దొంగే దొంగని...




యావత్ ప్రపంచాన్ని తప్పుదారి పట్టిస్తూ ఆత్మరక్షణ దాడులని చెప్పటం దొంగేదొంగ అని అరచిన గూండాయిజం తప్ప ఇది మరొకటి కాదు. ఏకపక్షంగా కుంటిసా కులతో ముందుగా దాడులను ప్రారంభించిందే అమెరికా-ఇజ్రాయిల్ కూటమి. ఒక దేశం మీద అమెరికా మిలిటరీ యుద్ధం చేయాలంటే పార్లమెంటు అనుమ తి అవసరం. అది లేదు గనుక తనకున్న పరిమిత అధికారాలతో మిలిటరీ చర్య ముసుగులో యుద్ధం చేస్తున్నాడు. దానికీ అవకాశాలు మూసుకు పోవటంతో ఆత్మరక్షణ అంటున్నాడు.అసలు అమెరికాకు ఆసియాలోని హోర్ముజ్ జలసంధితో పనేమిటి? అక్కడికి మిలిటరీని దించాలని ఐరాస ఏదైనా తీర్మానం చేసిందా? ఇరాన్ ఒకవేళ గతంలో కుంటి సాకులతో మరోసారి ఇరాన్‌పై అమెరికా దాడులకు తెగబడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎప్పుడేం జరుగుతుందో తెలియని స్థితి. తమ నిఘా హెలికాప్టర్‌ను ఇరాన్ కూల్చివేసిందనే సాకుతో ఈ పని చేస్తున్నది. తాము కావాలని కూల్చలేదని టెహరాన్ చెబుతున్నా వినిపించుకోకుండా విధ్వంసానికి పాల్పడింది. దానికి ప్రతిగా సహజంగానే ఇరాన్ కూడా పద్దెనిమిది అమెరికా స్థావరాల మీద క్షిపణులతో బదులు తీర్చుకుంది. ఇరాన్‌పై మిలిటరీ చర్యలకు అధ్యక్షుడి అధికారాలకు అమెరికా ప్రజాప్రతినిధుల సభ కత్తెర వేస్తూ తీర్మానించటానికి ముందే పార్లమెంటును, తాను అంగీకరించిన అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పం దాన్ని ఉల్లంఘించిందా? అదీ లేదు. అయినప్పటికీ అది అణుబాంబులను తయా రు చేసే కార్యక్రమంతో ముందుకు పోతున్నందున దాడులు చేశామని చెప్పటానికి అమెరికాకు ఉన్న హక్కేమిటి? అణుకార్య క్రమంపై ఇరాన్‌తో ఒప్పందం చేసుకున్నది వాషింగ్టన్, దాన్ని ఉల్లంఘించిందీ అదే, ఏడేండ్ల తరువాత అణుశు ద్ధి చేస్తున్నదంటూ 2025జూన్‌లో పన్నెండు రోజులపాటు దాడులు చేసి అలాంటి కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేశామని చెప్పిందీ ట్రంపే. ఇప్పుడు మరోసారి వాటిని ధ్వంసం చేసేందుకు దాడులు ప్రారంభిం చినట్లు చెప్పిందీ అతగాడే, ఒకసారి నాశనం చేసినదాన్ని మరోసారి ఎలా చేస్తారు? పశ్చిమాసియాలో తనను వ్యతిరేకించే ఒక బలమైన శక్తిని దెబ్బతీయాలనే దుష్టతలంపుతో చెబుతున్న సాకులు తప్ప మరొకటి కాదు. ఐదు వారాల దాడుల్లో ఇరాన్ మిలిటరీ శక్తిని పనికి రాకుండా చేశామని, దాని ఆయుధ సంపత్తి మొత్తాన్ని నాశనం చేశామని ట్రంప్ పదేపదే చెప్పిన మాటలు తెలిసినవే.ఇదే విధంగా ఇరాన్‌తో అదిగో ఒప్పందం కుదిరిందీ ఇదిగో రేపే సంతకాలు అన్నట్లుగా 37సార్లు సెలవిచ్చిందీ అదే పెద్దమనిషి. మంగళ,బుధవారాల్లో దాడులు చేసి మరోసారి ఇరాన్ మిలిటరీ వ్యవస్థలను దెబ్బతీసినట్లు చెప్పుకోవటానికి అమెరికా సిగ్గనిపించ టం లేదా! ఇక్కడే అసలు కీలకం దాగుంది. తాజా దాడుల్లో జోర్డాన్‌లో ఉన్న అమెరికా ఎఫ్ రకం యుద్ధ విమానాలున్న కేంద్రంపై దాడులు చేసి వాటిని ధ్వంసం చేశామని ఇరాన్ చెబుతున్నది. పంచ మ విమానవాహక యుద్ధ నౌకమీద కూడా క్షిపణులను ప్రయోగించినట్లు చెప్పింది. డోనాల్డ్ ట్రంప్ ఎన్ని గొప్పలు చెప్పుకున్నప్పటికీ అక్షయ పాత్ర మాదిరి టెహరాన్ క్షిపణులు, డ్రోన్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో అమెరికన్లకు అంతుబట్టక జుట్టు పీక్కుంటున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్తాన్ దాడి చేయటం అంతర్జాతీయ న్యాయచట్టాలకు విరుద్ధమంటూ ఐరాసలో మనదేశం నిరసన తెలపటం సరైనదే అనుకున్నపుడు అదే చట్టాన్ని అమెరికా, ఇజ్రాయిల్ ఉల్లంఘించి ఇరాన్ మీద జరిపిన దాడిని ఎందుకు ఖండించలేదు? మన రూపాయలు తీసుకొని చమురు విక్రయించిన ఇరాన్ నుంచి 2019 నుంచి ఒకవైపు చమురు కొనుగోలు నిలిపివేశాం. 'ఎవరినుంచైనా కొనుగోలు చేస్తాం మా మీద ఎవరూ ఆంక్షలు పెట్టలేరు' అంటూ గంభీరమైన ప్రకటనలు మరోవైపు.

# శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్యక్షేత్రాలు- సప్త మోక్ష ధామాల విశేషాలివే!



మన సంప్రదాయం ప్రకారం దేవాలయ సందర్శన అనేది కేవలం పూజలు, ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మన సంస్కృతి, ఆధ్యాత్మికత, శాస్త్రీయత మరియు మానసిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుంది. మహాభారతంలో పాండవులు, రామాయణంలో శ్రీరాముడు, పరశురాముడు, బలరాముడు వంటి గొప్ప గొప్ప పురాణ పురుషులు కూడా పవిత్ర క్షేత్రాలను, ఆలయాలను సందర్శించి తీర్థయాత్రల ఆవశ్యకతను మానవాళికి తెలియజేసారు. ఈ క్రమంలో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్య ప్రదేశాలు సప్త మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు సంచరించిన ఈ 7 క్షేత్రాలు దర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్య ప్రదేశాలు నేటి మోక్ష ధామాలుశ్రీకృష్ణుడు తాను జన్మించిన దగ్గర నుంచి అవతార పరిసమాప్తి చెందే వరకు సంచరించిన ప్రదేశాలు నేడు పుణ్య ధామాలుగా విరాజిల్లుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.

**శ్రీకృష్ణ జన్మభూమి, మథుర (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర ప్రదేశం మథుర. ఉత్తరప్రదేశ్?లో వెలసి ఉన్న ఈ క్షేత్రం శ్రీకృష్ణుని జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. యాదవ వంశానికి చెందిన కృష్ణుడు ఇక్కడే కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడే శ్రీకృష్ణ జన్మస్థానంగా ప్రసిద్ధి చెందిన చెరసాలను చూడవచ్చు. మథురలో శ్రీ కృష్ణ జన్మభూమి మందిరం, ద్వాకాధీశ్ ఆలయం, బిర్లా మందిర్ దర్శనీయ స్థలాలు.

**ద్వారకాధీష్ ఆలయం, ద్వారక (గుజరాత్)**

శ్రీకృష్ణుడు తన రాజ్యమైన ద్వారకను నిర్మించుకున్న ప్రదేశమే ద్వారకా నగరం. ఇక్కడే ద్వారకాధీశుని ఆలయం వెలసి ఉంది. ఈ మందిరాన్ని 'జగత్ మందిర్' అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుని మనవడైన 'వజ్రనాభుడు' ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. గోమతి నది ఒడ్డున 5 అంతస్తులు, 72 స్తంభాలతో ఈ ఆలయం విరాజిల్లుతోంది. ద్వారకలో ప్రధాన ఆలయమైన జగత్ మందిరంతో పాటు, సముద్రంలో మునిగిపోయిన పాత ద్వారకను సూచించే 'బేట్ ద్వారక ను కూడా భక్తులు దర్శించుకుంటారు.

**బాంకే బిహారీ ఆలయం, బృందావనం (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుని బాల్య లీలలకు ప్రసిద్ధి చెందిన బృందావనంలో ఈ బాంకే బిహారీ ఆలయం ఆలయం ఉంది. ఇక్కడ కృష్ణుడని బాలుడిగా, ఠాకూర్ జీగా పూజిస్తారు. ఇక్కడ ఏడాదిలో ఒక్కసారి అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు బాలకృష్ణుడి పాదాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది. రాధా వల్లభ ఆలయం, నిధివన్ ఇక్కడ దర్శనీయ స్థలాలు.

**గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయం (కేరళ)**

గురువాయూర్?ను 'భూలోక వైకుంఠం' అని పిలుస్తారు. ద్వాపర యుగాంతంలో దేవగురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించినట్లుగా తెలుస్తోంది. ద్వాపర యుగంలో ఏర్పడిన ప్రళయంలో ద్వారకా నగరం మునిగినప్పుడు శ్రీకృష్ణుడే తన విగ్రహాన్ని తన శిష్యునికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సముద్ర జలాలపై తేలియాడుతూ వస్తున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని బృహస్పతి, వాయుదేవుడు ప్రతిష్టించినందున క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది.

**ఉడిపి శ్రీకృష్ణ మఠం (కర్ణాటక)**

ఉడిపి శ్రీ కృష్ణ మఠం ఉడిపిలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 13వ శతాబ్దంలో ద్వైత సిద్ధాంత కర్త అయిన శ్రీ మాధవాచార్యులు దీనిని స్థాపించారు. ఇక్కడ శ్రీకృష్ణుని ఒక చిన్న నవగ్రహ కిటికీ ద్వారా దర్శించుకోవడం ఒక ప్రత్యేక ఆచారం. ఇక్కడే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని రుక్మిణి దేవి పూజించిందని నమ్ముతారు.

**పూరీ జగన్నాథ ఆలయం (ఒడిశా)**

శ్రీకృష్ణుడు తన సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువైన అతి ప్రాచీనమైన మరియు ప్రసిద్ధ ఆలయం. ఆషాఢమాసంలో ఇక్కడ జరిగే పూరి జగన్నాథ్ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

**ఇస్కాన్ ఆలయాలు**

ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తిని వ్యాప్తి చేసిన ఇస్కాన్ సంస్థకు చెందిన ఆలయాలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ద్వారా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయాల్లో విగ్రహాలు పాలరాతితో, జీవకళ ఉట్టిపడేలా ఉండడం విశేషం.శ్రీకృష్ణ మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాల దర్శనం మోక్షకారమని విశ్వాసం.జైశ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసిం

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!



సృ ష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్ర ^తో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదం ్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరపున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# దాంపత్య బంధానికీ "విశ్రాంతి"



శరీరం అలసిపోతే విశ్రాంతినిస్తాం. ఒత్తిడికి గురైతే మానసికంగా రిలాక్స్ అవుతాం. అనుబంధానికీ ఈ సూత్రం వర్తిస్తుందంటున్నారు నిపుణులు. వివాహిక బంధం శాశ్వతమైనా అప్పుడప్పుడూ దానికి కాస్త రెస్ట్ ఇవ్వాలని చెబుతున్నారు. ఎలాగంటే, ఎప్పుడూ మీతోనే గడిపే మీ భాగస్వామికి వ్యక్తిగతంగా కాస్త సమయం కేటాయించుకునే అవకాశం ఇస్తే సరిపోతుందట. తద్వారా ఇటు మీరు, అటు మీ భాగస్వామికి నచ్చినట్లుగా సమయం గడపొచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో భాగస్వామికి ఈ సమయం ఎందుకివ్వాలి? దీనివల్ల అనుబంధంలో ఎలాంటి ప్రయోజనాలు చేకూరతాయి? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

ఎందుకీ రెస్ట్?: ప్రతి ఒక్కరికీ కొన్ని ఇష్టాయిష్టాలు, అభిరుచులు ఉంటాయి. పెళ్లయ్యాక బాధ్యతలు పెరిగిపోవడం, ప్రతి విషయంలో సర్దుకుపోవడం, రాజీపడడం, భాగస్వామికే పూర్తి సమయం కేటాయించడం, కెరీర్?పై దృష్టి పెట్టడం ఇలా కారణమేదైనా.. మనల్ని మనం నిర్లక్ష్యం చేస్తుంటాం. తద్వారా మానసికంగా ఒత్తిడికి గురవుతామంటున్నారు నిపుణులు. దీని ప్రభావం వ్యక్తిగతంగానే కాదు, అనుబంధం పైనా కూడా పడుతుందని చెబుతున్నారు. ఇలాంటి ఒత్తిళ్ల నుంచి బయటపడి తిరిగి పునరుత్తేజితం కావడానికే ఆ వ్యక్తిగత సమయం దోహదపడుతుందని పేర్కొంటున్నారు. ఈ సమయంలో తమకు నచ్చిన అంశాలపై దృష్టి పెట్టడం, ఇష్టమైన పనులు చేయడం వల్ల మనసు చురుగ్గా మారుతుందట. తద్వారా భాగస్వామితో మరింత అన్యోన్యత ఏర్పడుతుందని సూచిస్తున్నారు.జుట్టు సమస్యలా? – ఏ విటమిన్ వల్ల ఏ లోపం కనిపిస్తుందంటే!ఇవి గుర్తుంచుకోవాలి : దంపతులిద్దరూ ఇలా తమకంటూ కొంత వ్యక్తిగత సమయాన్ని కేటాయించుకోవడమే కాదు.. ఎవరికి వారుగా ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే ఫలితం ఉంటుందని చెబుతున్నారు.ఎలాగూ మీ కంటూ కాస్త వ్యక్తిగతం సమయం దొరికిందన్న ఉద్దేశంతో ఏ ఆఫీస్? పనిలోనో లేదంటే ఇంటి పనుల్లోనో నిమగ్నం కావద్దంటున్నారు నిపుణులు. ఈ టైంలో మిమ్మల్ని సంతోష పెట్టే అంశాలపై దృష్టి పెట్టాలని చెబుతున్నారు. అయితే, కొందరికి షాపింగ్?కి వెళ్లడం ఇష్టం ఉండచ్చు, ఇంకొందరికి ఫ్రెండ్స్?తో సరదాగా గడపాలనిపించవచ్చుట. ఇలా మీకు నచ్చిన పనులు చేస్తే మనసు పునరుత్తేజితమవుతుందని తెలియజేస్తున్నారు.ప్రస్తుత బిజీ లైఫ్?లో భాగస్వామితో గడిపే సమయమే తక్కువ. అయితే, ఇలా ప్రతిరోజూ ఎవరికి వారు విడివిడిగా గడపాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. ఏ నెలకో, రెండు నెలలకో ఓసారి ఇలా చేసినా చాలని సూచిస్తున్నారు.ఒకే ఇంట్లో ఎవరికి వారుగా సమయం గడపాలనుకుంటే.. భార్యాభర్తలు ఒకరినొకరు డిస్టర్బ్ చేసుకోకుండా వేర్వేరు గదుల్ని కేటాయించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఫోన్లు చేసుకోవడం, సందేశాలు పంపుకోవడం వంటి వాటికీ బ్రేక్ ఇవ్వాలని సలహా ఇస్తున్నారు.వారితో పంచుకోవాలట : ఈ క్రమంలో దాంపత్య బంధంలో ప్రతిదీ పారదర్శకంగా ఉన్నప్పుడే అనుబంధం మరింత దృఢమవుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఎవరికి వారు వ్యక్తిగత సమయం

# స్కోడా కోడియాక్ RS వచ్చేస్తోంది- బుకింగ్‌లు ఎప్పటి నుంచంటే?




భారత మార్కెట్లోకి "స్కోడా కోడియాక్ ూా" త్వరలో అడుగుపెట్టనుంది. అంతకంటే ముందు, ఈ పర్ఫార్మెన్స్ ూఖు బుకింగ్‌లు జూన్ 22, 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. దేశంలో చెక్ కార్ల తయారీ సంస్థ నుంచి వస్తున్న తొలి ూా-బ్యాడ్జ్ ూఖు ఇదే కావడం విశేషం.మొదటి బ్యాచ్‌లో ఈ ూఖుకి చెందిన కేవలం 50 యూనిట్లను మాత్రమే మార్కెట్లోకి తీసుకురానున్నారు. స్కోడా కోడియాక్‌కు చెందిన ఈ పర్ఫార్మెన్స్-ఓరియెంటెడ్ వెర్షన్‌లో "స్కోడా ఆక్టేవియా ూా"లో ఉండే 2.0-లీటర్ ూ× టర్బో-పెట్రోల్ ఇంజిన్‌నే వాడనున్నారు. స్కోడా ఆక్టేవియా ూా కూడా ఈ ఏడాది చివర్లో భారత్‌కు రెండో అలాట్‌మెంట్ కింద తిరిగి వస్తుందని భావిస్తున్నారు.స్కోడా కోడియాక్ ూా డిజైన్: డిజైన్ పరంగా చూస్తే, కొత్త "కోడియాక్ ూా" స్టాండర్డ్ మోడల్ కంటే విభిన్నంగా, మరింత అగ్రెసివ్ లుక్?లో ఉంటుంది. ఇందులో కొత్తగా డిజైన్ చేసిన బంపర్లు, గ్లాస్-బ్లాక్ ఎక్స్‌టీరియర్ యాక్సెంట్లు, ూా-కోసం ప్రత్యేకంగా రూపొందించిన పెద్ద అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో ట్విన్-ఎగ్జాస్ట్ సెటప్ ఉపయోగించారు.స్కోడా కోడియాక్ ూా ఇంజిన్: ఈ కారులో కంపెనీకి చెందిన సుపరిచితమైన 2.0-లీటర్ ూ× టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే ఇంజిన్ "స్కోడా ఆక్టేవియా ూా"లో కూడా ఉంటుంది. ఈ 4-సిలిండర్ ఇంజిన్ 261 ఎప్త్రజూ పవర్, 400 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ప్రస్తుతం భారతదేశంలో అటర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే మ్ముడవుతున్న స్టాండర్డ్ స్కోడా కోడియాక్‌తో పోలిస్తే 60 ఎప్త్రజూ అదనపు పవర్, 80 చీఎ అదనపు టార్క్‌ను అందిస్తుంది. ఈ కారులో 7-స్పీడ్ ఖూ+ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉపయోగించారు. ఇది నాలుగు చక్రాలకు పవర్?ను అందిస్తుంది. ఈ కారు 0 నుంచి 100 వేగాన్ని 6.3 సెకన్లలో అందుకుంటుందని, దీని టాప్ స్పీడ్ 231 నిఎజూప్త్ర అని స్కోడా ఆటో చెబుతోంది.

స్కోడా కోడియాక్ ూా ధర: స్కోడా ఆటో ఇండియా ఇటీవలే తన అప్‌డేటెడ్ కోడియాక్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 46.99 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. మెరుగైన పనితీరును అందించే హార్డ్‌వేర్, ూా-స్పెసిఫిక్ అప్‌డేట్‌లను పరిగణనలోకి తీసుకుంటే, "స్కోడా కోడియాక్ ూా"ను కేవలం ఒకే ఒక 'ఫుల్లీ లోడెడ్' (అన్ని ఫీచర్లతో కూడిన) వేరియంట్?గా విడుదల చేసే అవకాశం ఉంది. దీని ధర దాదాపు రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్)గా ఉండొచ్చు. కాగా, "ఆక్టేవియా ూా"ను అక్టోబర్ 2025లో రూ. 49.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో విడుదల చేశారు.

## అవగాహనతోనే సైబర్ మోసాలు అరికట్టవచ్చు

**- ఆదిలాబాద్ ఎల్డిఎం ఉత్పల్ కుమార్ ధామ్**




**ఆదిలాబాద్ జిల్లా, మావల : జులై 12,**
ఆదిలాబాద్ జిల్లా మావల మండలం బట్టి సావర్గం గ్రామంలో మావల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎల్డియం ఉత్పల్ కుమార్ ధామ్ హాజరై మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఏటీఎం కార్డు వివరాలు తెలుపవద్దని సూచించారు. ఫోన్లకు వచ్చే మెసేజ్ లకు, వాట్సప్ లింక్ లకు, ఏపీకే ఫైల్స్ కు, రివార్డ్ ఫైల్స్ కు స్పందించ వద్దని తెలిపారు. ఓటిపి ఎవరికి షేర్ చేయొద్దని సూచించారు. అనుచిత ఫోన్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండాలని తెలిపారు. అవగాహన ద్వారానే సైబర్ మోసాలు అరికట్టవచ్చని సూచించారు. సైబర్ మోసాల పట్ల ఎలాంటి అనుమానం వచ్చిన స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మావాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న, సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

## నా ఊరు నా బాధ్యత గా అభివృద్ధి పనులలో ముందడుగు

- **కన్నెపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం....**
- **గ్రామాభివృద్దే మా ద్యేయం,సర్పంచ్ మోర్లే పార్వతి....**
- **ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో గ్రామ అభివృద్ధికి మరో అడుగు.....**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :జూన్ 12,:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో ఉమ్మడి అదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, గ్రామ సర్పంచ్ మోర్లే పార్వతి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న రోడ్డు రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ మోర్లే పార్వతి తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వెంటనే స్పందించి గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ దండే విఠల్‌కు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, సోనులే గణపతి, యువ నాయకులు మోర్లే పాండురంగ్, మోర్లే రాజు, జునారి శంకర్, మందడే విజయ్, గ్రామ పెద్దలు కోకోడే పెంటు, నాగోశే నానయ్య, సెండే నానయ్య, సెండే బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐతో కరోనా టీకా డిజైన్




**అంతర్జాతీయం : జూన్ 12, :**కృత్రిమ మేధ(ఏఐ) మరో రికార్డు సృష్టించింది. ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా కొత్త రకం టీకాను డిజైన్ చేసింది.కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం లోని శాస్త్రవేత్తలు ఈ టీకాను మానవులపై ప్రయోగించి పరిశీలిస్తున్నారు.
ఆరు సంవత్సరాల క్రితం లక్షల మంది ప్రాణాలు తీసిన కోవిడ్ మహమ్మారి తదనంతర కాలంలో పలు రకాలుగా రూపాంతరం చెందింది...

## త్వరలో వాహనాలూ మాట్లాడుకుంటాయ్



**ఢిల్లీ : జూన్ 12,:**వి 2వి వెహికల్ టూ వెహికల్ కమ్యూనికేషన్ టెకా ్నలజీని కేంద్ర ప్రభుత్వం త్వరలో తప్పనిసరి చేయబోతోంది.ఎలా పని చేస్తు ంది? కార్లు, ట్రక్కులు, బైక్‌లు పర స్పరం సిగ్నల్స్ ద్వారా "మాట్లాడుక ుంటాం ు". ఒకదాని స్పీడ్, లొకేషన్, బ్రేకింగ్ వివ రాలు మరొ కదానికి వెంటనే తెలుస్తాయి .ఎం దు కు? రోడ్లు విస్తరిస్తున్నా, వేగ నియంత్రణ చేస్తున్నా ప్రమాదాలు తగ్గడం లేదు. రోజూ ఎక్కడో ఒక చో ట ప్రాణాలు పోతున్నాయి. వి 2 వి వల్ల వాహనాలు ఢీకొనే ముందే డ్రైవర్‌కి వార్నింగ్ వస్తుంది.
**బెనిఫిట్స్:**– ప్రమాదాలు తగ్గుతాయి– ట్రాఫిక్ ఫ్లో మెరుగుపడుతుంది – ఎమర్జెన్సీ బ్రేకింగ్ ఆటోమేటిక్ అవుతుంది

## కేంద్రం కీలక నిర్ణయం..125 రోజులకు పని దినాల పెంపు....



**డీల్లీ : జూన్ 12, :**గ్రామీణ ప్రజల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద గతంలో ఉన్న 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచుతూ 'వీబీజీ రామ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.ఈ కొత్త పథకం 2026, జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తుందని, ఇది గ్రామీణ ఉపాధి కల్పనలో కీలక మలుపు అని ఆయన పేర్కొన్నారు...

# భయం వద్దు, జాగ్రత్తలు ముద్దు స్వీయ నియంత్రణనే రక్ష..

కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో వణికిస్తున్న ఎబోలా ప్రపంచవ్యాప్తంగా కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా... లేదా ఆ దేశాల మీదుగా వచ్చినా.. స్వీయ నియంత్రణలోకి వెళ్లాలని సూచించింది. భారత్ లో ఇప్పటివరకు ఎబోలో కేసులు ఏవీ నిర్ధారణ కానప్పటికీ జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. మనకు రాదులే అనే నిర్లక్ష్యం వీడి జాగ్రత్తలు తీసుకోవటం కీలకమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే పుకార్లు నమ్మకుండా.. ప్రభుత్వ సూచనలు పాటించడం అవసరమని చెబుతున్నారు. భయాన్ని వీడి..జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎబోలా ముప్పు నుంచి తప్పించుకోవచ్చని భరోసా ఇస్తున్నారు. అనుమానం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్ళటం మంచిదని సూచిస్తున్నారు. ఇటీవల సుడాన్ నుండి హైదరాబాద్ కు వచ్చిన ఇద్దరికి లక్షణాలు కనిపించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎబోలా పట్ల అలర్ట్ అయ్యారు. ఎబోలా లక్షణాలు పసిగట్టడం, దాదాపు 21 రోజులు స్వీయ నియంత్రణలోకి వెళ్ళటం మంచిదని చెబుతున్నారు. కల్లోలం సృష్టించిన కరోనా వైరస్ ను ఎదుర్కోవడం ద్వారా ఎన్నో అనుభవాలను, సంసిద్ధతను మన దేశం తెలుసుకుంది. ఎబోలా పట్ల భయపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే ముఖ్యం. పరిశుభ్రత చర్యలు పాటించడం, రోజుకి నాలుగు సార్లు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి. మాంసాహారులు బాగా ఉడికించి తినడం శ్రేయస్కరం. ఈ నేపథ్యంలో ఎబోలా పట్ల అవగాహనకు, లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. ఎబోలా "బుండిబుగ్యో" వైరస్ కోసం వైద్య సేవలు అందించేందుకు అవసరమైతే ప్రతి జిల్లాలో ఎబోలా అత్యవసర వార్డును కూడా ఏర్పాటు చేస్తే మంచిదేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భయం వద్దు - జాగ్రత్తలే ముద్దు అనే భావనతో ముందుకు సాగాలి.....ఎబోలా ను ఎదుర్కోవడం ఎలా? ఎబోలా వ్యాధి అనేది మానవులలో వచ్చే ఒక తీవ్రమైన, ప్రాణాంతకమైన అనారోగ్యం.మూడు వేర్వేరు వైరస్‌లు పెద్ద ఎత్తున ఎబోలా వ్యాధి వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఇవి ఎబోలా వైరస్, సుడాన్ వైరస్, బుండిబుగ్యో వైరస్.ఎబోలా వ్యాధిలో సగటు మరణాల రేటు సుమారు 50శాతంగా ఉంది. గత వ్యాప్తిలలో మరణాల రేట్లు 25--90శాతం మధ్య మారుతూ వచ్చాయి.ఆమోదించబడిన టీకాలు, చికిత్సలు కేవలం ఒక వైరస్ (ఎబోలా వైరస్)కు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మిగిలిన బుండిబుగ్యో వైరస్ తదితర వాటికి మందులు అభివృద్ధి దశలో ఉన్నాయి. వ్యాప్తి నియంత్రణ ఎలా? వ్యాప్తి నియంత్రణ అనేది రోగులకు అందించే సహాయక సంరక్షణ, సంక్రమణ నివారణ, నియంత్రణ, వ్యాధి పట్ల నిఘా, కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రయోగశాల సేవలు, సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు, అవసరమైతే టీకాలు వేయడం, వంటి అనేక చర్యలపై ఆధారపడి ఉంటుంది.ఎబోలా వ్యాధి అనేది ఫిలోవిరిడే కుటుంబంలోని ఆర్థోఎబోలావైరస్ జాతికి చెందిన వైరస్‌ల వల్ల వస్తుంది. ఇప్పటి వరకు ఆరు రకాల ఆర్థోఎబోలావైరస్‌ను గుర్తించారు. వీటిలో మూడు పెద్ద వ్యాప్తికి కారణమవుతాయని తెలిసింది.
ఎబోలా వైరస్ వ్యాధి (ఈవిడి )కి కారణమయ్యే ఎబోలా వైరస్ (ఈ బిఓవి ),సుడాన్ వైరస్ వ్యాధి (ఎస్ వి డి )కి కారణమయ్యే సుడాన్ వైరస్ (ఎస్ యుడి వి ),బుండిబుగ్యో వైరస్ (బీడీబీవీ ) కారణమవుతుంది బుండి బుగ్యో వైరస్ వ్యాధి (బీవీడీ )కి.
ఎబోలా వ్యాధి మొదటిసారిగా 1976లో రెండు ఏకకాల వ్యాప్తిలలో సంభవించింది. ప్రస్తుత దక్షిణ సూడాన్‌లోని నజారాలో సూడాన్ వైరస్ వ్యాధి కాగా, రెండవ వ్యాప్తి ప్రస్తుత డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని యంబుకులో బుండిబుగ్యో వైరస్ జరిగింది. ఈ రెండవ వ్యాప్తి ఎబోలా నదికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో సంభవించింది, ఆ నది పేరు మీదుగానే ఈ వ్యాధికి ఆ పేరు వచ్చింది.ఎబోలా కొన్ని వైరస్ లకు టీకాలు, చికిత్సలు ఉన్నప్పటికీ, ఎస్ వి డి లేదా బీవీడీ నేటి బుండిబుగ్యో వైరస్ వంటి ఎబోలా వ్యాధులకు ఆమోదించబడిన టీకా లేదా చికిత్స ఏదీ లేదు. ప్రతిపాదిత మందుల ఉత్పత్తులు అభివృద్ధి దశలో ఉన్నాయి.ఒకరి నుండి ఒకరికి వ్యాధి ప్రబలడం




టెరోపోడిడే కుటుంబానికి చెందిన పండ్ల గబ్బిలాలు ఆర్థో-ఎబోలావైరస్‌కు సహజ ఆతిథేయ జీవులని భావిస్తున్నారు . అనారోగ్యంతో లేదా చనిపోయి ఉన్న లేదా వర్షారణ్యాలలో కనిపించే పండ్ల గబ్బిలాలు, చింపాంజీలు, గొరిల్లాలు, కోతులు, అడవి జింకలు లేదా ముళ్ళపందులు వంటి సోకిన జంతువుల రక్తం, స్రావాలు, అవయవాలు లేదా ఇతర శరీర ద్రవాలతో ప్రజలు దగ్గర గా ఉన్నప్పుడు ఈ వైరస్ మానవ జనాభాలోకి ప్రవేశించగలదు. అడవిలో ఉండే పెద్ద గబ్బిలాలు ఎబోలా వైరస్ కు మూలం. అవి కొరికిన పండ్లు తిన్నా.. గబ్బిలాలను వేటాడి మాంసాహారంగా తిన్నా ఎబోలా వస్తుంది. ఆఫ్రికాలో ఇలానే మొదలైంది.గాయపడిన చర్మం లేదా శ్లేష్మ పొరల ద్వారా ప్రత్యక్ష సంపర్కం వల్ల ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి ఈ వైరస్ సోకవచ్చు అని వైద్య నిపుణులు చెపుతున్నారు. బుండిబుగ్యో వైరస్ అయితే రక్తంలో వైరస్ ఉన్నంత కాలం వారు ఇతరులకు వ్యాధిని అంటించగలరు.ఎబోలా వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నప్పుడు ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది తరచుగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అంటువ్యాధి నివారణ జాగ్రత్తలను కఠినంగా పాటించనప్పుడు, రోగులతో సన్నిహితంగా ఉండటం ద్వారా ఇది సంభవిస్తుంది.బుండిబుగ్యో వైరస్ తో మరణించిన వ్యక్తి మృతదేహంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న, ఖనన కార్యక్రమాలు చేసిన కూడా ఎబోలా వ్యాధి వ్యాప్తికి దోహదం చేస్తాయి.సంక్రమణ నుండి లక్షణాలు కనిపించే వరకు ముఖ్యంగా బుండిబుగ్యో వైరస్ కాల వ్యవధి 2 రోజుల నుండి 21 రోజుల వరకు వ్యక్తి వ్యాధి నిరోధక శక్తిని బట్టి రోగం బయటపడుతుంది.ఎబోలా వ్యాధి లక్షణాలు ఎబోలా వ్యాధి లక్షణాలు అకస్మాత్తుగా కనిపించవచ్చు.వాటిలో జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి ఉంటాయి. వీటి తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది ఈ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం.రక్తస్రావం ఒక సాధారణ లక్షణం అనే భావన ఉన్నప్పటికీ, ఇది అంత తరచుగా జరగదు. వ్యాధి ముదిరిన దశలో సంభవించవచ్చు. కొంతమంది రోగులలో వాంతి, మలంలో రక్తం పడటం, ముక్కు, చిగుళ్ళు నుండి రక్తస్రావంతో సహా అంతర్గత, బాహ్య రక్తస్రావం జరగవచ్చు. సూదులు చర్మాన్ని గుచ్చిన ప్రదేశాలలో కూడా రక్తస్రావం జరగవచ్చు.రోగ నిర్ధారణఎబోలా వ్యాధిని మలేరియా, టైఫాయిడ్ జ్వరం, షిగెల్లోసిస్, మెనింజైటిస్, ఇతర వైరల్ హెమరేజిక్ జ్వరాల వంటి ఇతర అంటు వ్యాధుల నుండి వైద్యపరంగా వేరు చేసి గుర్తించడం కష్టం.ఎందుకంటే వ్యాధి యొక్క ప్రారంభ దశలో లక్షణాలు ఒకేలా ఉంటాయి.
చికిత్ససంవత్సరాలుగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ ), దాని భాగస్వాములు, రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను ఎలా అందించాలి. వారు బ్రతికే అవకాశాలను ఎలా పెంచాలి అనే విషయాలను వివరించే మార్గదర్శకాలను, శిక్షణను అభివృద్ధి చేశాయి. ఇదే ఆప్టిమైజ్డ్ సపోర్టివ్ కేర్ అని పిలువబడింది. రోగిని కోలుకోవడానికి ఉత్తమ మార్గంలో ఉంచే ఇతర విధానాలను కవర్ చేస్తుంది.ప్రమాద కారకాలపై, వ్యక్తులు తీసుకోగల రక్షణ చర్యలపై అవగాహన పెంచడం మానవ వ్యాప్తిని తగ్గించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. ప్రమాదాన్ని తగ్గించేందుకు వీలుగా అనేక అంశాలపై దృష్టి పెట్టాలి. ఎబోలా రోగులతో దగ్గరి శారీరక సంబంధాన్ని నివారించాలి. త్వరితగతిన సంరక్షణ అందించడానికి, ఇంట్లో వ్యాధి వ్యాప్తిని నివారించడానికి, రోగులను నిర్దేశిత చికిత్సా కేంద్రంలో వేరుగా ఉంచాలి.ప్రజలకు వ్యాధి గురించి, అలాగే దాని వ్యాప్తిని ఎలా నియంత్రించాలో అనే విషయంపై పూర్తి అవగాహన ఉండాలి. వ్యాప్తి నివారణ చర్యలలో భాగంగా మరణించిన వారికి సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు మెడికల్ టీమ్ సహాయం తో నిర్వహించడం , ఎబోలా వ్యాధి సోకిన వారితో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి 21 రోజుల పాటు వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా, ఆరోగ్యవంతులను రోగుల నుండి వేరు చేయడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సంరక్షణ అందిం చడం వంటివి ఉన్నాయి. మంచి పరిశుభ్రతను, శుభ్రమైన వాతావరణాన్ని పాటిం చడం కూడా చాలా ముఖ్యం.ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో ఇన్ఫెక్షన్‌ను నియంత్రించడం
ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల వ్యాధి నిర్ధారణతో సంబంధం లేకుండా, వారికి చికిత్స అందించేటప్పుడు ఎల్లప్పుడూ ప్రామాణిక జాగ్రత్తలు తీసుకోవాలి . వీటిలో ప్రాథమిక చేతి పరిశుభ్రత, శ్వాసకోశ పరిశుభ్రత, వ్యక్తిగత రక్షణ పరికరాల వాడకం (వ్యాధి సోకిన పదార్థాల తుంపరలు లేదా ఇతర స్పర్శను నివారించడానికి), సురక్షితమైన ఇంజెక్షన్ పద్ధతులు మరియు సురక్షితమైన, గౌరవప్రదమైన మెడికల్ బృందంచే ఖనన పద్ధతులు ఉన్నాయి.ఎబోలా వ్యాధి ఉన్నట్లు అనుమానిస్తున్న లేదా నిర్ధారించబడిన రోగులకు చికిత్స అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల రక్తం, శరీర ద్రవాలతో పాటు, దుస్తులు, పరుపుల వంటి కలుషితమైన ఉపరితలాలు లేదా వస్తువులతో సంబంధాన్ని నివారించడానికి అదనపు అంటువ్యాధి నియంత్రణ చర్యలను పాటించాలి.ప్రాణాలతో బయటపడిన వారి సంరక్షణ కోలుకున్న వారందరికీ, వారి భాగస్వాములకు, కుటుంబాలకు గౌరవం, మర్యాద, కరుణ చూపించాలి. ఆర్థోఎబోలావైరస్ పరీక్షలో నెగటివ్ వచ్చిన కోలుకున్న రోగులను ఐసోలేషన్‌లో ఉంచవద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూ హెచ్ ఓ ) సిఫార్సు చేస్తోంది. కోలుకున్న వారు వైద్యపరమైన, మానసిక పరిణామాల (సీక్వెలే) రెండింటితోనూ బాధపడవచ్చు. ఈ పరిణామాలను తగ్గించడానికి సంరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం , సమాజంలో తిరిగి కలవడానికి మద్దతు ఇవ్వడం, కౌన్సెలింగ్, బయోలాజికల్ పరీక్షలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభావిత దేశాలను ప్రోత్సహిస్తోంది... ముఖ్యంగా విదేశాల నుండి వచ్చే వారిపై నిఘా ఉండాలి, అంతర్జాతీయ విమానాశ్రయాలు ట్రాన్సిట్ హాల్టిలో వ్యాది కి గురికావచ్చు, కాని ఎయిర్ పోర్టు లో గంటల్లో వ్యాధి లక్షణాలు కనబడకపోవచ్చు. 21 రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న ఆర్థిక ఇబ్బందుల రిత్యా ముందు జాగ్రత్త పేరుతో విదేశాల నుంచి వచ్చే వారిని 21 రోజులు కోరంటైన్ ( ఎవరిని కలవకుండా ) పెట్టడం సాధ్యం కాదు గడచిన 21 రోజుల్లో వ్యాధి గురి అయినా తెలియక ఇతరులతో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా సహజంగా జీవించడం కూడా వ్యాధి విస్తరణకు మూల కారణం అవుతుంది. మనకు సంబంధం లేకుండా ఎక్కడో దేశాల మధ్య యుద్ధం జరుగుతోంది కాని ధరల పెరుగుదాలతో మనమందరం ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నాం. రాబోయే రోజుల్లో ఇలాంటి వైరస్ పట్ల ఎవరికి వారు ఎప్పటికప్పుడు ఆరోగ్య సంస్థ సూచనలను పాటిస్తూ చాలా అప్రమత్తంగా ఉండాలి. పెద్ద గబ్బిలాలు ఉన్న అటవీ ప్రాంతాలు, పడుపాడిన భవనాలు, గబ్బిలా లు ఉన్న ఏరియాకు దూరంగా ఉండాలి. వ్యక్తిగత స్వీయ నియంత్రణనే ఆరోగ్య రక్ష.

డా యం. అర్. యన్. వర్మ. సీనియర్ జర్నలిస్ట్. సెల్ : 9848069524

# పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం

**- పోలీస్ సిబ్బందికి గుండె వైద్య పరీక్షలు: పోలీస్ కమిషనర్**





**ఖమ్మం : జూలై 12,** పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్యానికి పోలీస్ శాఖ ప్రాధాన్యమిస్తోందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఖమ్మం ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఈసీజీ, టూడీ ఈకో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిభిరాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ఆరోగ్యంగా ఉంటేనే విధులను సక్రమంగా నిర్వహించగలుగుతారని, కుటుంబంలో ప్రశాంత ఉంటుందన్నారు. స్వీయ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎదుర్కొనే ఒత్తిడి కారణంగా గుండె జబ్బులు, ప్రాణాంతక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన గుండె వైద్య పరీక్షలు ఈసీజీ,టూడీ ఈకో పరీక్షలను యశోద వంటి ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, సిబ్బందికి ఈ ఆరోగ్య ప్రొఫైల్స్‌ను అందిస్తున్నాయట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రముఖ యశోద హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు భరత్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వినయ్ కుమార్, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్ సాంబశివరావు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గానికి 47.౨౦ కోట్ల రూపాయలు వంతెనల నిర్మాణ పనులకు పరిపాలన అనుమతులు

**ముదిగొండ: జూన్ 12,** ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర నియోజకవర్గంలో కోట్ల రూపాయలు వంతెనల నిర్మాణ పనులకు పరిపాలన అనుమతులు. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి ఫలితంగా నియోజకవర్గ పరిధిలోని పలు హై లెవెల్ బ్రిడ్జి ల (హెచ్. ఎల్. బి. ఎస్) పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. రోడ్లు డ భవనాల శాఖ (ఆర్ అండ్ బి) జారీ చేసిన జి. ఓ . ఆర్ . టి నెంబర్ .301, తేదీ 2026 జూన్ 4 ప్రకారం మధిర నియోజ కవర్గంలోని ప్రధాన రహదారులపై వంతెనల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించింది. మధిర నియోజకవర్గ ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను పరిష్కరించి, గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో ఈ పనులు చేపట్టబడుతున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తూ మధిర నియోజకవర్గానికి భారీ నిధులు తీసుకువస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు






GOVERNMENT OF TELANGANA
ABSTRACT
T,R&B Dept– Sanction of HLBs/ Bridge works / Approach Roads in various Districts in the State - Administrative Sanction – Accorded - Orders – Issued.
TRANSPORT, ROADS AND BUILDINGS (R.II) DEPARTMENT
G.O.Rt.No.301 Dated:04.06.2026
Read the following:
1. From the Chief Engineer (R&B) SR, Hyderabad, Lr.No. Bridge works/SE (D&P) /EE-3/DEE/AEE/2025-26, Dt.19.5.2025.
2. G.O.Rt.No.458, TR&B(R.II) Dept., Dated 10-10-2025.
ORDER:-
In the letter 1st read above, the Chief Engineer (R&B), State Roads, Hyderabad has requested the Government, to sanction (69) works for an amount of Rs.255.1 Crores for HLBs, Bridges and approach roads in various districts in Telangana State.
2. In the G.O. 2nd read above, Government have accorded permission for taking up the approaches on either side including balance bridge proper of newly constructed bridge at Ukashetty vague sanctioned vide G.O.Rt.No.260, TR&B (R.II) Dept., Dated 2-6-2016 for an amount of Rs. 6.00 Crores from the savings in the work " Construction of HLB at KM 29/4-6 on Nagarkurnool to Gopalpet via Revally Road in Wanaparthy District sanctioned in G.O. Rt.No. 388, TR&B (R. II) Dept., Dated 11-8-2023.
3. Government after careful examination of the matter hereby accord administrative sanction for an amount of Rs. 249.40 Crores (Rupees Two Hundred and Forty Nine Crores and Forty Lakhs Only) for taking up of (68) works duly excluding the work sanctioned in the G.O. 2nd read above, as shown in Annexure-I, Annexure-II and Annexure-III appended to the G.O. under PLAN MDR Head of Account: 5054-04-MH 337-GH 25 – SH (07) – 530 – 531 duly allotting additional budget.
4. The I/c. Engineer-in-Chief (R&B), State Roads, Hyderabad shall take further action accordingly.
5. This order issues with the concurrence of Finance (EBS.X) Department vide their U.O.No. 3155043/259/A1/EBS.X/2025, Dated 06-06-2025.

సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి మరింత దోహదపడ ఉన్నాయి. మధిర మండలంలో మంజూరైన ప్రధాన పనులు. మాటూరు పేట గ్రామం వద్ద నిదానపురం–మాటూరుపేట రోడ్డుపై హెచ్ ఎల్ బి పునర్నిర్మాణం–డ్రైన్ల నిర్మాణం–1–40 కోట్ల రూపాయలు. రాయపట్నం బ్రిడ్జి–మోటమర్రి రోడ్డుపై కి మీ 4/4–6 వద్ద హెచ్ ఎల్ బి పునర్నిర్మాణం–3.60 కోట్ల రూపాయలు. దేశినేని పాలెం–ఇల్లూరు రోడ్డుపై హెచ్ ఎల్ బి పున్ననిర్మాణం–2.30 కోట్ల రూపాయలు. దెందుకూరు–ఖమ్మంపాడు గ్రామాల వద్ద హెచ్ ఎల్ బి పున్నమిర్మాణం–5.60 కోట్ల రూపాయలు. మీనవోలు–తొండల గోపవరం రోడ్డుపై హెచ్ ఎల్ బి పున్న నిర్మాణం–2.50 కోట్ల రూపాయలు. మధిర –నందిగామ రోడ్డుపై రెండు మైనర్ బ్రిడ్జిల పున్న నిర్మాణం–5.50 కోట్ల రూపాయలు. మొత్తం మధిర మండలానికి 20.90 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు పరిపాలన అనుమతులు లభించినవి. నియోజకవర్గాన్ని ఈ విధంగా అభివృద్ధి చేస్తున్న సందర్భంగా మధిర నియోజకవర్గ ప్రజల తరపున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు....

## ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ ముజమ్మిల్




**నారాయణఖేడ్, జూన్ 12** :విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ముజమ్మిల్‌కు శనివారం ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పోలీసు శాఖలో విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో చూపిన కృషిని గుర్తించి ఎస్పీ ఈ ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రాసుల శ్రీశైలంతో పాటు సహచర పోలీసు సిబ్బంది ముజమ్మిల్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.

## జీలకర్ర, సెలెరీ, మెంతి నీరు.. ఉదయం ఖాళీ కడుపుతో తాగడానికి ఏది ఎక్కువ మంచిది?



ఈ రోజుల్లో జీలకర్ర నీరు, సెలెరీ నీరు, మెంతి నీరు వంటి ఇంటి చిట్కాలతో ఉదయం ప్రారంభించడం ఒక ట్రెండ్‌గా మారింది. ఇవి బరువు తగ్గించడంలో, శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయని సోషల్ మీడియాలో చెబుతున్నారు. అయితే ఆయుర్వేద నిపుణుల ప్రకారం ఇవి అందరికీ ఒకేలా పనిచేయవు. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని బట్టి వాటి ప్రభావం మారుతుంది. అందుకే ఎవరికి ఏ పానీయం మంచిదో తెలుసుకోవడం అవసరం.జీలకర్ర నీరుజీలకర్ర నీరు జీర్ణక్రియకు చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపులో జీర్ణ ఎంజైమ్‌లు, పైత్యరసం విడుదలను పెంచి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. భోజనం తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా బరువుగా అనిపించే సమస్యలు ఉన్నవారికి ఇది ఉపయోగకరం. ఉదయం ఖాళీ కడుపుతో తాగితే మంచి ఫలితం ఉంటుంది. తయారు చేయడానికి ఒక టీస్పూన్ జీలకర్రను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం వడకట్టి తాగాలి.సెలెరీ నీరుసెలెరీలో థైమోల్ అనే పదార్థం ఉంటుంది. ఇది కడుపు నొప్పి, తిమ్మిర్లు, అజీర్ణం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే ఇది చాలా ఘాటుగా ఉండే కారణంగా జాగ్రత్త అవసరం. యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట లేదా దీర్ఘకాలిక గ్యాస్ట్రిటిస్ ఉన్నవారు దీన్ని రోజూ తీసుకోకూడదు. ఎందుకంటే ఇది ఆమ్లత్వాన్ని పెంచవచ్చు. గర్భిణీలు సెలెరీ నీరు పూర్తిగా మానుకోవడం మంచిది, ఎందుకంటే ఇది గర్భాశయ సంకోచాలను ప్రేరేపించవచ్చు. దీనిని అప్పుడప్పుడు మాత్రమే ఔషధంగా ఉపయోగించాలి.
మెంతి నీరుమెంతి నీరు జీవక్రియను మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయప డుతుంది. మెంతుల్లో ఉండే కరిగే పీచు పదార్థం ఆహారం జీర్ణం అవడాన్ని నెమ్మదింపజేస్తుంది. ఇది ప్రీడయాబెటిస్, టైప్–2 దయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరం. అలాగే దీర్ఘకాలిక మలబద్ధకం ఉన్నవారికి కూడా సహాయపడుతుంది. అయితే మెంతుల నీరు కొంచెం చేదుగా ఉంటుంది. ఎక్కువగా తీసుకుంటే విరేచనాలు కావచ్చు. దయాబెటిస్ మందులు తీసుకునే వారు వైద్యులను సంప్రదించిన తర్వాత మాత్రమే మెంతుల నీరు తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.మీ ప్రధాన లక్ష్యం బరువు తగ్గడం అయితే జీలకర్ర నీటిని ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అధిక ఆకలి లేదా షుగర్ లెవల్స్ నియంత్రణ కోసం మెంతుల నీరు తాగవచ్చు. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఈ మూడు పానీయాల్లో మీకు సరిపోయేదాన్ని ఎంచుకోవడం ఉత్తమం.

## సరికొత్త ఉత్సాహంతో దూసుకుపోయిన దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు సరికొత్త ఉత్సాహంతో దూసుకుపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, దేశీయంగా ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ రెండు కూడా భారీ లాభాలను నమోదు చేశాయి. ఇవాళ మార్కెట్స్ ముగిసే సమయానికి 23,622.90 వద్ద నిఫ్టీ ముగియగా, 75,527.95 దగ్గర సెన్సెక్స్ క్లోజ్ అయింది.ఉదయం మార్కెట్ ప్రారంభమే లాభాలతో మొదలైంది. రోజంతా కొనుగోలుదారులు పూర్తి పట్టు సాధించడంతో మార్కెట్లు ముగిసే సమయానికి కీలక సూచీలు గరిష్టాల వద్ద స్థిరపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1695.41 పాయింట్లు లాభపడి కీలక మైలురాయిని అధిగమించింది, ఎన్ఎస్ఈ నిఫ్టీ 461.30 పాయింట్లు పుంజుకుని సరికొత్త రికార్డు స్థాయిల వద్ద వారాంతాన్ని ముగించింది.పశ్చిమాసియాలో యుద్ధం ముగిసే సూచనలు, అమెరికాలో ద్రవ్యోల్బణం అదుపులోకి రావడం, అక్కడ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల అంచనాలు వెలువడటంతో గ్లోబల్ మార్కెట్లు పుంజుకున్నాయి. ఇది మన దేశీయ మార్కెట్‌కు పెద్ద బూస్ట్‌గా నిలిచింది. గత కొన్ని రోజులుగా ఒడుదొడుకులను ఎదుర్కొంటున్న ఐటీ, బ్యాంకింగ్ రంగాల షేర్లలో నేడు భారీగా కొనుగోళ్లు జరిగాయి. ముఖ్యంగా దిగ్గజ సంస్థల షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపించాయి. గత కొన్ని సెషన్లుగా నికర విక్రయదారులుగా ఉన్న విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తిరిగి భారత మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది.టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, టాటా మోటార్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్ గెయినర్స్‌గా నిలువగా, పవర్ గ్రిడ్, ఎన్‌టీపీసీ మారుతి సుజుకి, సన్ ఫార్మా కొద్దిపాటి నష్టాలతో ముగిశాయి.

## బీజేపీ ఆధ్వర్యంలో బీఎల్ఏ-2ల నియోజకవర్గ స్థాయి సమావేశం




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 12,** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో సాలూరు నియోజకవర్గ బీఎల్ఏ-2ల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ బలోపేతం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బూత్ స్థాయి కార్యకర్తల బాధ్యతలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఆయన ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణల కోసం వినియోగించే ఫారం-6, ఫారం-7, ఫారం-8 గురించి బీఎల్ఏలకు సమగ్రంగా వివరించారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హ పేర్లు తొలగించేలా బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా జనరల్ సెక్రటరీ గొర్లె భానోజీరావు మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.జిల్లా కోశాధికారి పేర్ల విశ్వేశ్వరరావు పార్టీ కార్యక్రమాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల సమన్వయంపై సూచనలు చేశారు. బీఎల్ఏ-1 డాక్టర్ హేమనాయక్ మాట్లాడుతూ ఓటరు జాబితా పరిశీలనలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు.పట్టణ అధ్యక్షులు వానపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 243 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని తెలిపారు. ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతం, ఓటర్లతో నిరంతర సంబంధాలు కొనసాగించడం ద్వారా రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సమావేశంలో మక్కువ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అల్లు వెంకటరావు మక్కువ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే మక్కువ మండలానికి చెందిన 18 మంది సభ్యులు బీజేపీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. వారిని జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఇతర నాయకులు పార్టీ తరపున ఘనంగా స్వాగతించారు.నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు బీజేపీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఐక్య పోరాటంతో డిమాండ్లు సాధిద్దాం...

**-ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాధ**



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 12,** ఐక్య పోరాటంతో డిమాండ్లు సాధిద్దామని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి, ఏపీ శ్రామిక మహిళ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బలగ.రాధనాయుడు పిలుపునిచ్చారు.శుక్రవారం సాలూరు పట్టణంలో ఉన్న రైస్ మిల్స్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, హోల్ సేల్ కిరాణా, హోల్ సేల్ ఉల్లిపాయలు, హోల్ సేల్ ఆయిల్ షాప్ లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి రాధా నాయుడు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులకు శ్రమ దోపిడీ జరుగుతుందని దాన్ని నిలువరించాలంటే కార్మికులంతా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అన్యాయంగా వ్యవహరిస్తూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ని తీసుకొచ్చారని రద్దు చేసేవరకు పోరాటం కొనసాగించాలన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న హమాలీల కూలీ రేట్లు మాత్రం పెరగడం లేదని, కష్టానికి తగ్గ కూలిరేట్లు సాధించేవరకు ఏఐటీయు సి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కూలీరేట్లు పెంచే విషయంలో హోల్ సేల్ వ్యాపార యజమానులు ఆలోచన చేసి కళాశీల కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు .అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుక న్నారు.కళాశీల జట్లు సంఘ ప్రెసిడెంట్ గా కరణం శంకర్రావు కార్య దర్శి గా పూడి రాము ఏఐటీయూసీ సాలూరు ప్రెసిడెంట్ గంధం శంకర్రావు వైస్ ప్రెసిడెంట్ శంకర్రావు కళాసిజట్లు సం ఘం గౌరవ అధ్య క్షురాలుగా బలగరాధనాయుడు కార్యవర్గపు స భ్యులు సత్య నారా యణ త్రినాధ రామారావు నాగేశ్వరరావు లను ఎన్నుకోవ డం జరిగినది.ఈ కార్యక్రమంలో పలు జట్ల కళాశీలు పాల్గొన్నారు.

## సాలూరులో వైసీపీ 'వెన్నుపోటుకు 2 ఏళ్లు' నిరసన ర్యాలీ



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 12,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సాలూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.స్థానిక వైఎస్సార్సీపీ కార్యాల యం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, కోటవీధి జంక్షన్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల ముఖ్య నాయకులు, పట్టణ నాయకులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వంపై పలు విమ ర్శలు చేస్తూ, పార్టీ కార్యకర్తలు తమ నిరసనను వ్యక్తం చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా కూటమి పాలనలోని లోపాలను ఎత్తిచూపుతూ,ఎన్నికల ముందు అన్నదాత సుఖీభవ ఎన్నికలయ్యాక అన్నదాత దుఃఖీభవ, నిరుద్యోగ భృతి ద్వారా నెలకు 3000 ఇస్తానని ఒక పైసా కూడా ఇవ్వకుండా మోసం, 2 ఏళ్లలో ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీ చేశారని, కేంద్రం ఇచ్చేది కాకుండా అదనంగా 20 వేలు ఇస్తానని చెప్పి రైతన్నకు చంద్రబాబు వెన్నుపోటుకు 2 ఏళ్లు,2ఏళ్ల కూటమి పాలనలో విత్తనాలకు క్యూ, ఎరువులకు క్యూ, ఏరులై పా మద్యం... వీధికో బెల్టు షాపు, ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 ఇస్తామని ఒక పైసా కూడా ఇవ్వకుండా మోసగాడు చంద్రబాబు అని విద్య సేవ చేశారు. వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో పత్తి సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు

**-అధిక దిగుబడులు, గులాబీ రంగు పురుగు నివారణే లక్ష్యం: వ్యవసాయ శాస్త్రవేత్తలు.**
**-పురుగుమందుల వాడకం తగ్గించి, సేంద్రియ పద్ధతులు పాటించాలి: ఏవో గోపాల్ రెడ్డి.**
**-రైతులు పురుగుమందు పిచికారి సమయంలో పిపిఈ కిట్ ధరించాలి: సిపిఎఫ్ మేనేజర్ అరవింద్...**




**చెన్నారావుపేట: 12 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలోని కోనాపురం, కాల్ నాయక్ తండా గ్రామాలలో సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో నూతన పద్ధతి అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు శనివారం ఒక సమగ్ర అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు కెవికె మామ్నూర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజు, డాక్టర్ సౌమ్య, చెన్నారావుపేట వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, యంగ్ సైం టిస్ట్ సాయిచంద్, హర్షవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై, రైతులకు పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ: తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటడం ద్వారా ఎకరాకు పత్తి దిగుబడి గణనీయంగా పెరుగుతుంది.పత్తి రైతులకు ప్రధాన శత్రు వుగా మారిన గులాబీ రంగు పురుగు సమస్యను ఈ నూతన పద్ధతి ద్వారా సమర్థవంతంగా నియంత్రించవచ్చని వారు స్పష్టం చేశారు.పంట కాలం త్వరగా ముగియడం వల్ల తదుపరి పంటకు భూమి త్వరగా సిద్ధమవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. చెన్నారావుపేట మండలం వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ: రైతులు అవసరానికి మించి పురుగుమందులు, రసాయన ఎరువులు వాడడం వల్ల ఆశించిన దిగుబడి రాకపోగా, పెట్టుబడి ఖర్చులు భారంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రసాయనాలను సమతుల్యంగా, కేవలం అవసరమైన మోతాదులోనే వినియోగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యంగ్ సైంటిస్ట్‌లు సాయిచంద్, హర్షవర్ధన్ కూడా పాల్గొని పత్తిలో మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.సిపిఎఫ్ మేనేజర్ అరవింద్ మాట్లాడుతూ: మితిమీరిన రసాయనాల వాడకం వల్ల భూసారం దారుణంగా పడిపోతోందని, ఇది భవిష్యత్తు వ్యవసాయానికి ప్రమాదకరమని హెచ్చరించారు. రైతులు పంటలపై పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో తమ ఆరోగ్య రక్షణ కోసం తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలని కోరారు.రైతులు సొంతంగా సేంద్రియ కషాయాలను (కషాయాలు, జీవామృతం వంటివి) తయారు చేసి వినియోగించడం ద్వారా భూసారం పెరగడమే కాకుండా, మార్కెట్ నుంచి కొనే ఖరీదైన మందుల ఖర్చు తగ్గి పెట్టుబడి భారం తగ్గుతుందని అన్నారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, లావుడ్య తిరుపతి, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, సిపిఎఫ్ ఫీల్డ్ ఫెసిలిటేటర్లు రాజు, శివరాజు, శృతి, రమేష్, సంతోష్, ఈర్య, తిరుపతి, కుమారస్వామి, సందీప్, ప్రియాంక, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత ని మించిన దేశభక్తి లేదు - కృష్ణ రాంటెంకి. ఆర్.టి.ఐ యాక్ట్ ట్రైనర్

**కొమరం భీం ఆసిఫాబాద్: జూన్ 12,**:జెండా ఊపడం, నినాదాలు ఇవ్వడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం – ఇవన్నీ దేశభక్తి అనుకుంటాం. కానీ నిజమైన దేశభక్తి అంటే ఏమిటి? అది బాధ్యతతో మొదలవుతుంది. బాధ్యత లేని దేశభక్తి ఒక గొప్ప మాట, ఖాళీ నినాదం మాత్రమే.




**– బాధ్యత అంటే ఏమిటి?**

బాధ్యత అంటే "ఇది నా దేశం, ఇది నా సమస్య" అని భుజాల మీద వేసుకోవడం. రోడ్డు మీద చెత్త వేయకుండా ఉండడం బాధ్యత. ట్రాఫిక్ రూల్స్ పాటించడం బాధ్యత. పన్నులు కరెక్ట్‌గా కట్టడం బాధ్యత. మీ పక్కన ఉన్న పేదవాడికి సాయం చేయడం బాధ్యత. ఇవి చిన్న చిన్న పనులే. కానీ కోటి మంది ఇలా చేస్తే దేశం ఎలా ఉంటుందో ఊహించండి.

**– బాధ్యత లేని దేశభక్తి ప్రమాదం**

ఫేస్‌బుక్‌లో "భారత్ మాతా కి జై" అని రాసి, మరుక్షణమే పబ్లిక్ ప్రాపర్టీ పాడుచేసేవాళ్ళు ఎంతమంది లేరు? సరిహద్దులో సైనికుడు ప్రాణం ఇస్తున్నాడు అని చెప్పి, మనం మాత్రం ఓటు వేయకుండా, కరెంట్ బిల్లు కట్టకుండా, అవినీతికి సహకరిస్తూ ఉంటాం. ఇది దేశభక్తా? లేక దేశభక్తి ముసుగులో స్వార్థమా? దేశాన్ని బలహీనపరిచేవి బయటి శత్రువులు కాదు. మన బాధ్యతారాహిత్యమే. ప్లాస్టిక్ వాడి సముద్రాలు పాడుచేయడం, నీళ్లు వృథా చేయడం, ఉద్యోగం చేసే చోట అలసత్వం చూపడం – ఇవన్నీ దేశద్రోహంతో సమానం. ఎందుకంటే మీరు మీ దేశ భవిష్యత్తునే పాడుచేస్తున్నారు.

బాధ్యతే నిజమైన సేవస్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన పని అయిపోలేదు. అసలు పని ఇప్పుడే మొదలైంది. ఒక ఉపాధ్యాయుడు పిల్లలకు సరిగ్గా పాఠం చెప్పడం దేశభక్తి. ఒక డాక్టర్ రోగిని మనిషిలా చూడడం దేశభక్తి. ఒక రైతు నాణ్యమైన పంట పండించడం దేశభక్తి. ఒక క్లీనర్ వీధి ఊడ్చడం దేశభక్తి. సైనికుడు సరిహద్దు కాపాడుతాడు. మనం మన సరిహద్దు – మన ఇల్లు, ఆఫీస్, వీధి, ఊరు – కాపాడాలి. అదే మన డ్యూటీ. మీరు చేసే ప్రతి పని దేశానికి ఉపయోగపడేలా ఉంటే, మీరు చేసేదే దేశసేవ.

**– "నేను" నుండి "మనం" వరకు**

దేశభక్తి అంటే "నేను గొప్ప" అనుకోవడం కాదు. "మన దేశం గొప్పగా ఉండాలి" అని తపించడం. దానికోసం మన అలవాట్లు మార్చుకోవడం. ప్లాస్టిక్ బ్యాగ్ వాడకుండా గుడ్డ సంచి తీసుకెళ్లడం. నీళ్లు వృథా చేయకుండా పొదుపు చేయడం. చిన్న లంచం ఇవ్వకుండా నిజాయితీగా ఉండడం. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడం ఇవి త్యాగాలు కాదు. ఇవి మన బాధ్యతలు. జెండా మన గుండెల్లో ఉండాలి. కానీ ఆ జెండాకి విలువ తెచ్చేది మన చేతుల్లో ఉంది. మన బాధ్యతలో ఉంది. దేశం అంటే మట్టి కాదు, మనుషులం మనమే. మనం బాధ్యతగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. బాధ్యత ని మించిన దేశభక్తి లేదు. ఎందుకంటే బాధ్యతే దేశభక్తి యొక్క మొదటి మెట్టు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు కేన్ విలియమ్సన్ వీడ్కోలు!



న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ బ్యాటర్, మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు తక్షణమే వర్తించేలా రిటైర్మెంట్ ప్రకటించాడు. తన 16 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో 378 మ్యాచ్‌లు ఆడిన కేన్.. 48 సెంచరీలతో 19,346 పరుగులు సాధించాడు. అతడి సారథ్యంలోనే న్యూజిలాండ్ 2021లో తొలి ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గదను ముద్దాడింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ మధ్యలోనే ఈ 35 ఏళ్ల క్లాసిక్ ప్లేయర్ వీడ్కోలు పలకడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది.న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. 35 ఏళ్ల కేన్ విలియమ్సన్.. న్యూజిలాండ్ తరఫున 110 టెస్టులు, 175 వన్డేలు, 93 టీ20లు ఆడాడు. తన 16 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో 19 వేలకుపైగా పరుగులు సాధించాడు. ఇందులో 48 సెంచరీలు, ఆరు డబుల్ సెంచరీలు ఉన్నాయి. కివీస్ తరఫున అత్యుత్తమ క్రికెటర్‌గా పేరు పొందిన విలియమ్సన్ అన్ని పార్మాట్లకు గుడ్‌బై చెప్పినట్లు న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు శుక్రవారం (జూన్ 12, 2026) అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కేన్ విలియమన్స్ గతేడాది అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా వన్డే, టెస్ట్ ఫార్మాట్‌లకు సైతం వీడ్కోలు పలికాడు. “రిటైర్మెంట్ గురించి కొంతకాలంగా ఆలోచిస్తున్నా. అయితే నా వీడ్కోలుకు ఇదే సరైన సమయం అనిపించింది. 16 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో మధురానుభూతులు ఉన్నాయి. కివీస్‌కు ఐసీసీ మేజర్ టోర్నీ లేదనే భావన మాలో బలంగా ఉండిపోయింది. కానీ 2021లో ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం ద్వారా మా ఖాతాలోనూ ఒక ఐసీసీ టైటిల్ వచ్చి చేరినట్లయింది. న్యూజిలాండ్ తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడడం నా అదృష్టంగా భావిస్తున్నా. అన్నీ ఆలోచించే రిటైర్మెంట్‌పై నిర్ణయం తీసుకున్నా” అని కేన్ విలియమ్సన్ తన రిటైర్మెంట్ ప్రకటనలో రాసుకొచ్చాడు. కాగా కేన్ విలియమ్సన్ ఆటగాడిగా మాత్రమే కాకుండా సారథిగా కూడా తనదైన ముద్ర వేశాడు. 2016 నుంచి 2024 వరకు అంటే దాదాపు 8 ఏళ్ల పాటు న్యూజిలాండ్ జట్టుకు సారథ్యం వహించాడు. తన కెప్టెన్సీలో రెండుసార్లు ఐసీసీ వరల్డ్ కప్ ఫైనల్స్‌కు కివీస్‌ను చేర్చాడు. 2019 ప్రపంచకప్, 2021 టీ20 ప్రపంచకప్‌లో అతడు ఈ ఫీట్ సాధించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ గదను అందించాడు. ఇక కేన్ విలియమ్సన్ తన కెరీర్‌లో 110 టెస్టులాడి 9,515 పరుగులు, 175 వన్డేల్లో 7,256 పరుగులు, 93 టీ20ల్లో 2,575 పరుగులు పరుగులు చేశాడు. 40 టెస్టులు, 91 వన్డేలు, 75 టీ20ల్లో న్యూజిలాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ప్రస్తుతం న్యూజిలాండ్ జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా తొలి టెస్టు లార్డ్స్‌లో జరిగింది. కేన్ విలియమ్సన్ కెరీర్‌లో ఇదే చివరి అంతర్జాతీయ మ్యాచ్

# అత్యంత బిజీ ఫాస్ట్ బౌలర్‌గా సిరాజ్



మహమ్మద్ సిరాజ్ .. పరిచయం అక్కర్లేని పేరు. హైదరాబాద్ గల్లీ నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఈ పేసర్.. ఇప్పుడు టీమిండియాకు కీలకంగా మారాడు. ఒకప్పుడు బుమ్రాకు సపోర్టింగ్ రూల్‌లో మాత్రమే కనిపించిన ఇతడు.. ఇప్పుడు తనకంటూ ప్రత్యేకత సంపాదించాడు. టీమిండియా ప్రధాన పేసర్‌గా మారిపోయాడు. వైట్-బాల్ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు అందుకోలేకపోతున్న ఈ పేసర్.. టెస్టుల్లో మాత్రం సత్తాచాటుతున్నాడు. అంతేకాకుండా ఫిట్‌నెస్ విషయంలో ఎవరికీ అందనంతగా.. విరామం లేకుండా మ్యాచులు ఆడుతూ.. ఆదర్శనంగా నిలిస్తున్నాడు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ అనే పదం తన డిక్షనరీలోనే లేదు అన్నట్లుగా దూసుకెళు తున్నాడు. దీంతో ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత బిజీగా ఉండే ఫాస్ట్ బౌలర్‌గా మారిపోయాడు. గతంలో భారత బౌలర్లకు వరుసగా క్రికెట్ మ్యాచులు ఆడేవారు. ఆప్షన్లు తక్కువగా ఉండటంతో కపిల్ దేవ్ లాంటి ప్లేయర్ విరామం లేకుండా మ్యాచ్‌లు ఆడేవాడు. ఆ తర్వాత జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ కూడా ఇలాంటి క్రికెటే ఆడారు. కానీ బుమ్రా రాకతో పరిస్థితి మారిపోయింది. అతడి ప్రదర్శన దృష్ట్యా.. బీసీసీఐ అతడిపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. పనిభారం దృష్ట్యా పరిమిత సంఖ్యలోనే అతడిని మ్యాచ్‌లు ఆడిస్తూ వస్తోంది. దీంతో బుమ్రా గైర్హాజరీలో పేస్ దళాన్ని నడిపించే వ్యక్తి జట్టుకు అవసరమయ్యాడు. అలాంటి సమయంలో నేనున్నా అంటూ ముందుకొచ్చాడు సిరాజ్. అప్పటి నుంచి బిజీగా మారిపోయాడు. 2023 జనవరి నుంచి సిరాజ్ టెస్టులు, వన్డేలు, టీ20లు, ఐపీఎల్‌లో కలిపి 1,231 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఈ వ్యవధిలో ఇన్ని ఓవర్లు వేసిన ఏకైక ఫాస్ట్ బౌలర్ అతడే. ముఖ్యంగా సిరాజ్ టెస్టుల్లో కీలక పేసర్‌గా మారిపోయాడు. ఏకంగా 30 మ్యాచ్‌లలో 744 ఓవర్లు వేశాడు. అంటే దాదాపు ప్రతి టెస్టులో 25 ఓవర్లు వేశాడన్నమాట. మరో మాటలో చెప్పాలంటే, ఫాస్ట్ బౌలర్లపై అత్యధిక శారీరక శ్రమను పెట్టే ఫార్మాట్‌లోనే సిరాజ్ మొత్తం పనిభారంలో 60 శాతం ఉంది. అందుకే వైట్ బాల్ క్రికెట్‌లో సిరాజ్ అవసరం లేదనిపిస్తున్నా.. రెడ్ బాల్ క్రికెట్‌లో మాత్రం తప్పనిసరిగా ఎంపిక చేయాల్సిన పరిస్థితి కల్పించాడు. 2023 నుంచి భారత్ 33 టెస్టులు ఆడగా, సిరాజ్ వాటిలో 30 టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించాడు. ఇదే సమయంలో బుమ్రా.. కేవలం మూడింట రెండు వంతుల టెస్టులు ఆడాడు. 2025లో భారత్ ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడు, సిరాజ్ ఐదు టెస్టుల్లోనూ ఆడిన ఏకైక భారత సీమర్‌గా నిలిచాడు. 185 ఓవర్లు బౌలింగ్ చేసి జట్టు తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ముందున్న కఠిన సీజన్, వన్డే ప్రపంచకప్, టెస్టుల్లో సిరాజ్ అవసరాన్ని గుర్తించే సెలక్టర్లు ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20ల నుంచి సిరాజ్‌కు విశ్రాంతి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సీజన్‌లో భారత్ 17 వన్డేలు, 10 టెస్టులు ఆడాల్సి ఉంది. వన్డే ప్రపంచకప్ 2027 దృష్ట్యా.. బీసీసీఐ బుమ్రాతో పాటు.. సిరాజ్ పనిభారాన్ని కూడా ఇకపై పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం సిరాజ్ ఫిట్‌గా ఉన్నాడు, పనిభారం అనే పదం అతడికి అవసరం లేదు. కానీ సిరాజ్ మ్యాచ్ ఆడని పరిస్థితి తలెత్తకూడదనే ఉద్దేశంలో సెలక్టర్లు ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు!

# సచిన్ రికార్డు బద్దలు కొట్టిన వైభవ్



ఇండియా క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ టి20 టూర్‌కు సెలెక్ట్ అయి ఆల్రెడీ సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేసిన ఈ యంగ్ సెన్సేషన్ సీనియర్ టీమ్ డెబ్యూ కోసం ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇతను శ్రీలంకలో ఇండియా ఏ టీమ్ తరఫున ట్రయాంగులర్ సిరీస్ ఆడుతున్నాడు. అయితే ఈ నెల చివర్లో జరగబోయే ఐర్లాండ్ సిరీస్‌కు అక్కడ జరుగుతున్న కమ్యూనిటీ అల్లర్లు, గొడవలు ఒక పెద్ద థ్రెట్‌గా మారాయి. ఐర్లాండ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో లిస్‌బర్న్‌లో జరగాల్సిన ఇంటర్-ప్రొవిన్షియల్ టి20 ఫెస్టివల్‌ను ఇప్పటికే క్యాన్సిల్ చేశారు. ఈ ఆదివారం జరగబోయే ఐరిష్ సీనియర్ కప్, నేషనల్ కప్ మ్యాచ్‌ల నిర్వహణపై రాబోయే 48 గంటల్లో డెసిషన్ తీసుకుంటామని క్రికెట్ ఐర్లాండ్ బోర్డు తెలిపింది. ప్లేయర్స్, కోచ్‌లు, సపోర్టర్ల సేఫ్టీ తమకు అత్యంత ముఖ్యమని, లోకల్ అథారిటీస్‌తో నిరంతరం కాంటాక్ట్‌లో ఉన్నామని బోర్డు చెప్పింది. ఒకవేళ అక్కడ పరిస్థితులు కంట్రోల్‌లోకి రాకపోతే ఇండియా, ఐర్లాండ్ సిరీస్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. ఈ ఇష్యూను బీసీసీఐ కూడా క్లోజ్‌గా మానిటర్ చేస్తోందని, బెల్‌ఫాస్ట్‌లో గొడవలు తగ్గకపోతే మ్యాచ్‌లను వేరే వెన్యూకు షిఫ్ట్ చేసే ఛాన్స్ ఉందని సమాచారం. ఐపిఎల్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతూ సిక్సర్ల వర్షం కురిపించిన వైభవ్ సూర్యవంశీ, ఇప్పుడు ఇండియా ఏ టీమ్ తరఫున వన్డే ఫార్మాట్‌లో మాత్రం క్లాస్ అప్రోచ్ చూపిస్తున్నాడు. గురువారం ఆఫ్ఘనిస్తాన్ ఏ టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 22 బంతుల్లో 44 రన్స్ చేసి అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను ఒక్క సిక్స్ కూడా కొట్టకుండా కేవలం గ్రౌండ్ షాట్స్ ఆడటం విశేషం. ఐపిఎల్ తరహాలో కాకుండా వన్డే ఫార్మాట్‌కు తగ్గట్టు చాలా మెచ్యూర్డ్‌గా బ్యాటింగ్ చేశాడు. అయితే వైభవ్ ఒంటరి పోరాటం చేసినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఇండియా ఏ జట్టు ఆఫ్ఘనిస్తాన్ ఏ చేతిలో ఓడిపోయింది. ఈ అల్లర్ల సమస్య కనుక సాల్వ్ అయితే ఐర్లాండ్ గడ్డపై వైభవ్ సూర్యవంశీ హిస్టరీ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అతి చిన్న వయసులోనే టీమిండియా క్యాప్ అందుకోబోతున్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ పర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందో చూడాలని మేనేజ్‌మెంట్ కూడా ఆశగా ఉంది. కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ యంగ్ టాలెంట్‌ను ఇంటర్నేషనల్ లెవెల్లో టెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు.

# గిల్ వల్లే గుజరాత్ ఆటగాళ్లకు టీమిండియాలో చోటు

**- మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా**

కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వల్లే గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లకు భారత జట్టులో చోటు దక్కుతుందని మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. అయితే ఇది కొత్త కాదని, ధోనీ, కోహ్లీ, రోహిత్ శర్మ హయాంలోనూ ఈ విధానం కొనసాగిందని గుర్తు చేశాడు.ఇటీవల అఫ్గానిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో గుజరాత్ టైటాన్స్‌కు చెందిన ఏడుగురు ఆటగాళు ఉండటం విమర్శలకు దారి తీసింది. సోషల్ మీడియా వేదికగా టీమిండియా.. గుజరాత్ టైటాన్స్‌గా మారిపోయిందనే మీమ్స్ హల్‌ఛల్ చేశాయి.ఈ విమర్శలపై ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించాడు. ‘సోషల్ మీడియాలో నేను కూడా చాలా మీమ్స్ చూశాను. గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ స్కోర్‌కార్డులో కుల్దీప్ యాదవ్ ఏం చేస్తున్నాడని కొందరు, కగిసో రబాడను ఎందుకు పక్కన పెట్టారని మరికొందరు మీమ్స్ వేశారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఉన్నాడు కాబట్టే గుజరాత్ ప్లేయర్లందరికీ భారత జట్టులో చోటు దక్కుతోందనే భావన అభిమానుల్లో ఎందుకు ఉందో నాకు అర్థమవుతోంది. వేసుకోవాలి. వాషింగ్టన్ సుందర్‌ను తీసుకోకుండా ఉండాల్సిందా? ఖచ్చితంగా అతడికి చోటు దక్కాలి. మానవ్ సుతార్ తన ఎంపిక సరైనదేనని ప్రదర్శనతో నిరూపించుకున్నాడు. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణల ఎంపికపై ఎలాంటి సందేహాలు లేవు. సాయి సుదర్శన్ అంతకుముందే జట్టులో భాగమయ్యాడు. ఈ కోణంలో చూస్తే.. గిల్ లేదా కెఎల్ రాహుల్ ఎవరు కెప్టెన్‌గా ఉన్నా ఈ ఆటగాళ్లకు ఎలాగైనా జట్టులో చోటు దక్కేది. అయితే ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు. ధోనీ హయాంలో కూడా చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాళ్లకు టీమిండియాలో అవకాశాలు దక్కేవి.

# జట్టులోకి యశస్వి జైస్వాల్..



అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌కు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరమయ్యాడు. తొడ కండరాల గాయంతో చివరి నిమిషంలో ఈ సిరీస్‌కు అందుబాటులో లేకుండా పోయిన సంగతి తెలిసిందే. దాంతో అతని స్థానంలో యశస్వి జైస్వాల్‌ను సెలెక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. అయితే విరాట్ కోహ్లీ స్థానంలో దేవుడి బిడ్డ అయిన ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని, యశస్వి జైస్వాల్‌కు తుది జట్టులో అవకాశం దక్కదని మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాష్ చోప్రా అన్నాడు.శనివారం ధర్మశాల వేదికగా జరిగే తొలి వన్డేతో ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. టీమిండియా తుది జట్టు ఎంపికపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా..ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కోహ్లీ స్థానంలో యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేసినా.. తుది జట్టులో ఇషాన్ కిషన్‌ను ఆడించాలని ఆకాష్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ష్ఠ ‘టీమిండియాలో ఇషాన్ కిషన్ దేవుడి బిడ్డ. అనుకోకుండా అవకాశం వచ్చిన ప్రతీసారి అతను సత్తా చాటాడు. వన్డే సిరీస్‌లో అతను గనుక మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే కచ్చితంగా పరుగులు చేస్తాడు. ప్రస్తుతం అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.’అని ఆకాష్ చోప్రా చెప్పుకొచ్చాడు. బీసీసీఐ కాంట్రాక్ట్ కోల్పోయి భారత జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్ అనూహ్యంగా రీఎంట్రీ ఇచ్చాడు. కెప్టెన్‌గా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్‌కు తొలి టైటిల్ అందించాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2026లో సత్తా చాటాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ చెలరేగాడు. మరోవైపు రిషభ్ పంత్ ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతుండగా.. ఇషాన్ కిషన్ మాత్రం రీఎంట్రీలో సత్తా చాటుతున్నాడు. ఇప్పటి వరకు 27 వన్డేలు ఆడిన ఇషాన్ కిషన్ 42.40 సగటుతో 933 పరుగులు చేశాడు. బంగ్లాదేశ్‌పై అతను చేసిన 210 పరుగులే అతని అత్యధిక స్కోర్. ఆకాష్ చోప్రా భారత తుది జట్టు(అంచనా): రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.

# టీమిండియాను ఓడించాలంటే అదకొట్టే మార్గం..

**• పాక్ జట్టుకు కోచ్ వహాబ్ రియాజ్ హితబోధ**



ఇంగ్లాండ్ వేదికగా జూన్ 12న మహిళల టి20 ప్రపంచకప్ ఆరంభం కానుంది. ఈ టోర్నీలో తమ జట్టు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయదని, దూకుడే మంత్రంగా సాగుతుందని పాకిస్తాన్ మహిళల జట్టు కోచ్ వహాబ్ రియాజ్ స్పష్టం చేశారు. ఒక కఠినమైన గ్రూప్‌లో ఉన్నప్పటికీ.. ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా, లభించిన ఈ మెగా వేదికను ఆస్వాదిస్తూ తమ సహజమైన నైపుణ్యాలను ప్రదర్శించడానికే ప్రాధాన్యత ఇవ్వాలని జట్టుకు సూచించినట్లు ఆయన తెలిపారు. “ప్రపంచకప్‌లో ఆడటం అనేది ప్రతి ఆటగాడి కల. ఫలితం ఎలా ఉన్నా సరే.. మైదానంలోకి వెళ్లి మ్యాచ్‌ను ఆస్వాదించండి, మీ ప్రతిభను స్వేచ్ఛగా ప్రదర్శిస్తూ దూకుడుగా క్రికెట్ ఆడండి అని నా ఆటగాళ్లకు చెప్పాను” అని వహాబ్ రియాజ్ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు.. సాంప్రదాయ ప్రత్యర్థి భారత్, డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, నెదర్లాండ్స్ మరియు బంగ్లాదేశ్‌లతో కలిసి ఒకే పూల్‌లో ఉంది. గ్రూప్ దశ ఎంత కఠినంగా ఉన్నప్పటికీ, తమ ప్రాథమిక లక్ష్యం సెమీఫైనల్స్ బెర్తును ఖరారు చేసుకోవడమేనని వహాబ్ స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో పాకిస్తాన్ మహిళల జట్టు వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతోంది. అయితే, ఈ ఓటములు తమకు ప్రపంచకప్ ముందస్తు సన్నాహకంగా బాగా ఉపయోగపడ్డాయని కోచ్ అభిప్రాయపడ్డారు. “ఇటీవలి ఫలితాలు మాకు అనుకూలంగా రాకపోయినప్పటికీ.. ఐర్లాండ్ పర్యటన, అలాగే ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లు ఆడటం వల్ల మా ప్లేయర్లకు మంచి ఎక్స్‌పోజర్ లభించింది. ఇక్కడి వాతావరణం, పిచ్‌లు పాకిస్తాన్‌తో పోలిస్తే చాలా భిన్నంగా ఉంటాయి.

కానీ, ఆ వ్యత్యాసాల గురించి ఆందోళన చెందకుండా తమ సహజమైన ఆటను ఆడాలని జట్టుకు స్పష్టం చేశాం” అని వహాబ్ వివరిం చారు. ట్వంటీ-20 ఫార్మాట్‌లో ముందే ఏదీ అంచనా వేయలేమని, మ్యాచ్ ఏ క్షణంలోనైనా మలుపు తిరగొచ్చని ఆయన గుర్తుచేశారు. “టీ20 క్రికెట్‌లో ఏ ఫలితమైనా సాధ్యమే. మేము గెలవగలమనే బలమైన నమ్మకంతోనే ప్రతి గ్రూప్ మ్యాచ్‌లో బరిలోకి దిగు తాం. మా జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు ప్రతిభావంతులైన యువ ఆటగాళ్ల మంచి కాంబినేషన్ ఉంది. వరల్డ్ కప్‌లో రాణించాలంటే ప్రత్యర్థి ఎవరనేది పక్కనబెట్టి, మన సామర్థ్యంపై మనకు నమ్మకం ఉండాలి” అని వహాబ్ ధీమా వ్యక్తం చేశారు. పాకిస్తాన్ జట్టు ఇంగ్లాండ్ చేరుకున్నప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేదు. ఐర్లాండ్‌లో జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో ఐర్లాండ్, వెస్టిండీస్ చేతిలో ఓడిపోగా.. ఆ తర్వాత జరిగిన అధికారిక వార్మప్ మ్యాచ్‌లలో శ్రీలంక, స్కాట్లాండ్ చేతుల్లోనూ పరాజయం పాలైంది. అయినప్పటికీ, ఇంగ్లాండ్‌లోని పిచ్‌లు తమ బలానికి సరిపోతాయని వహాబ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంగ్లండ్ వాతావరణంలో ఇక్కడి పిచ్‌లు స్పిన్నర్లకు అనుకూలిస్తాయని, తమ జట్టులోని ప్రధాన బలం స్పిన్ బౌలింగేనని ఆయన ముగించారు. పాకిస్తాన్ మహిళల జట్టు తన తొలి మ్యాచ్‌లో జూన్ 14 (ఆదివారం) న బర్మింగ్‌హామ్ వేదికగా చిరకాల ప్రత్యర్థి భారత్‌తో తలపడనుంది.

# పూరీ మార్క్... స్లమ్ డాగ్ టీజర్



డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'స్లమ్‌డాగ్ -33 టెంపుల్ రోడ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రాగా, తాజాగా చిత్రయూనిట్ ఈ టీజర్ వెనుక ఉన్న కష్టాన్ని, షూటింగ్ ఆసక్తికర విశేషాలను చూపిస్తూ ఒక పవర్‌ఫుల్ 'టీజర్ మేకింగ్ వీడియో'ను విడుదల చేసింది. ఈ మేకింగ్ వీడియోలో దర్శకుడు పూరి జగన్నాథ్ తనదైన మార్క్ స్టైల్‌లో సీన్లను ఎంత అద్భుతంగా డిజైన్ చేశారో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా విజయ్ సేతుపతి ఒక యాచకుడి పాత్రలో విలక్షణమైన గెటప్, విభిన్నమైన డైలాగ్ డెలివరీ, మరియు యాక్షన్ సీక్వెన్స్ కోసం పడిన శ్రమ ఈ వీడియోలో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం సమాజంలో మనం చూసే యాచకుల వెనుక ఉండే కొన్ని నిజమైన సంఘటనలు మరియు బలమైన ఎమోషన్స్ ఆధారంగా తెరకెక్కుతోందని పూరి జగన్నాథ్ వివరించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి టబు ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుండగా, హీరోయిన్‌గా సంయుక్త.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ రోల్‌లో కనిపించ బోతున్నారు.

--------

# మాటే పాటయితే..సింగీతం తరహా మూవీ

## సింగ్ గీతంతో కొత్తగా ఆలోచించిన దర్శకుడు




94ఏండ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన ఫాంటసీ కామెడీ మ్యూజికల్ ఫిల్మ్ 'సింగ్ గీతం'. మాటల్లేకుండా 'పుష్పక విమానం' వంటి గొప్ప క్లాసిక్‌ని తెరకెక్కించిన సింగీతం.. 'మాటలే పాటలైతే' అని కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందించారని తెలియగానే, ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఆసక్తి మొదలైంది. పైగా ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మించడం, సింగీతం విజన్‌కి నాగ్ అశ్విన్ మేకింగ్ తోడవ్వడంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. కథలోకి వెళితే..ప్పుడే జైలు నుంచి విడుదలైన ప్రతాప్(ఆయాన్) తన తండ్రి తన పేరు రాసిన ఆస్తిని దక్కించుకునేందుకు అగ్రిమెంట్ పేపర్లను తీసుకొని కుబేరపురం గ్రామానికి వెళ్తాడు. అదో మిస్టీరియస్ విలేజ్. అక్కడ ఓ కొండ ఉంటుంది. ఆ కొండలో కుబేరుడి గుహ కూడా ఉంటుంది. ఆ ప్రాంత జనం కుబేరుడ్ని పూజిస్తుంటారు. ఎడారిని తలపించేలా ఉన్న ఆ ఊరిలో ఒకేఒక భారీ వృక్షం ఉంటుంది. ఆ చెట్టంటే ప్రాణం ఇచ్చే గౌరీ(అహల్య)ని కలుసుకుంటాడు ప్రతాప్. ఆమె ద్వారా సెల్ఫిష్ మైనింగ్ బిజినెస్ విమెన్ రేణు(షాలిని)ని కలుస్తాడు. ఆ ప్రాంతమంతా బంగారు గని అని రేణు మాటల ద్వారా తనకు అర్థమవుతుంది. రేణు, ఆమె తండ్రి(బెనర్జీ) ఇద్దరూ కలిసి తన పేరున్న స్థలంలో కూడా మైనింగ్ జరిపి, అక్కడున్న బంగారాన్ని కూడా దోచుకోవాలని చూస్తున్నారనే విషయం ప్రతాప్‌కి తెలుస్తుంది. ఉన్నట్టుండి భాగస్తుడైన ప్రతాప్ రావడంతో, చేసేది లేక రేణు, రేణు తండ్రి తమ వ్యాపారంలో ప్రతాప్‌ని కూడా బ ా గ స ్త డి గా చేర్చుకుంటారు. అప్పటికే ఆ ప్రాంతం అంతా మైనింగ్ జరిపేసి ఉంటుంది. ఒక్క వృక్షం ఉన్న ప్లేస్‌లో మాత్రం మైనింగ్ జరిగి ఉండదు. దాంతో అక్కడ మైనింగ్ చేద్దామని ప్రతాప్ సూచించడంతో, అహల్య వద్దని వారిస్తున్నా, ఆ భారీ వృక్షాన్ని కూలగొడతారు. దీంతో గౌరీ తీవ్ర మనస్తానికి గురవుతుంది. ఆ బాధలోనే అనుకోకుండా కుబేర గుహలోకి వెళ్తుంది. ఊహించని విధంగా ఆ ఊరి జనమందరికీ మాట కాస్తా పాటై కూర్చుంటుంది. అందరూ నిజాలు చెప్పేస్తుంటారు. మాటను పాటలా పాడుతూ అంతా విచిత్రంగా, విడ్డూరంగా ఫీలవుతుంటారు? ఆ జనానికి మళ్లీ మాట ఎలా వచ్చింది? కుబేరుడి శాపం వల్ల ఆ ప్రాంతంలో ఎలాంటి పరిణామాలు తలెత్తాయి? అనేది మిగతా కథ. సింగీతం శ్రీనివాసరావు అంటేనే ఓ ప్రయోగశాల. మాటే పాటైతే అంటూ మరో కొత్త ప్రయోగానికి తెర లేపుతూ చేసిన ప్రయత్నమే ఈ సినిమా. ఇది అన్ని సినిమాల్లాంటి సినిమా కాదు. నాగ్ అశ్విన్ చెప్పినట్టు ఇలాంటి సినిమాను ప్రపంచం నిజంగానే చూడలేదు. అది నిజంగా వందశాతం నిజం. అసలు ఇలాంటి ఆలోచన రావడమే నిజంగా గొప్ప విషయం. ఈ విభిన్నమైన కథ ద్వారా చాలా గొప్ప విషయాలను స్పృశించారు సింగీతం. పచ్చని చెట్టు బంగారం కంటే మిన్న అనే సందేశం ఈ సినిమాతో ఆయనిచ్చారు. పర్యావరణం గొప్ప తనాన్ని తెలిపేలా ఈ సినిమా తీశారు. సింగీతం విజన్‌ని, తెరపైకి తెచ్చేందుకు నాగ్ అశ్విన్ పడిన కష్టం అణువణువునా కనిపించింది. ఈ ప్రయోగం జనానికి ఎక్కితే, ఇది కచ్చితంగా మరో గొప్ప ప్రయత్నం అవుతుందని చెప్పక తప్పదు.

. ప్రయోగాత్మక చిత్రాలు ఇష్టపడే వాళ్లకు 'సింగ్ గీతం' కచ్చితంగా కొత్త అనుభూతిని ఇస్తుంది.



# నానీ మూవీలో రుక్మిణీ వసంత్

సప్త సాగరాలు దాటి', 'కాంతార 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో దక్షిణాదిలోనే కాక ఉత్తరాదిలోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం ఆమె చేతుల్లో యశ్ 'టాక్సిక్', ఎన్టీఆర్ 'డ్రాగన్' లాంటి భారీ చిత్రాలున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడామె తెలుగులో మరో కొత్త కబురు వినిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు నాని సొంత నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై నిర్మించనున్న ఓ కొత్త చిత్రం కోసం ఆమెను నాయికగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీన్ని 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ తెరకెక్కించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. ప్రధాన నటుడు ఖరారు కాగానే ఈ సినిమాని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉదని సమాచారం.

---------

# కిరణ్ అబ్బవరం కెఎ 13

## సొంత బ్యానర్‌పై దర్శకత్వ బాధ్యతలు



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో సరికొత్త అడుగు వేస్తూ, సరికొత్త ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న 13వ చిత్రానికి 'కెఎ13' అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ శనివారం నుంచి అధికారికంగా ప్రారంభం కాబోతున్నట్లు చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా ప్రకటించింది. అయితే ఈ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. కిరణ్ అబ్బవరం కేవలం హీరోగానే కాకుండా, ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా స్వయంగా ఆయనే చేపట్టడం విశేషం. దర్శకుడిగా ఆయనకు ఇది సరికొత్త ప్రయాణం కానుంది. జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఒక లాడ్జ్ లేదా హోటల్ రిసెప్షన్ డెస్క్‌పై ఉండే బెల్‌ను నొక్కుతున్నట్లుగా ఉన్న ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, కిరణ్ అబ్బవరం ఈసారి ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సస్పెన్స్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు.

# జైలర్-2లో గెస్ట్ పాత్రలో హృతిక్ ?



సూపర్‌స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'జైలర్ 2'. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో మొదట బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడని గతంలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ అండ్ ఇంటెన్స్ కామియో రోల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో రజినీకాంత్, హృతిక్ రోషన్ కలిసి నటించిన 'భగవాన్ దాదా' (1986) చిత్రం తర్వాత, దాదాపు 40 సంవత్సరాల అనంతరం వీరిద్దరూ కలిసి మళ్లీ ఒకే స్క్రీన్‌పై కనిపించబోతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌కి సంబంధించిన కొన్ని కీలకమైన సన్నివేశాలను జూన్ 22, 23 తేదీల్లో చెన్నైలో ప్రత్యేకంగా వేసిన సెట్స్‌లో భారీ ఎత్తున చిత్రీకరించనున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఈ మైండ్ బ్లోయింగ్ క్రేజీ అప్‌డేట్ ఇటు సౌత్ ఇండస్ట్రీతో పాటు అటు నార్త్ ప్రేక్షకుల్లోనూ సినిమాపై ఉన్న అంచనాలను ఒక్కసారిగా స్కై హైకి తీసుకెళ్లింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, ఎస్.జె.సూర్య, మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సీనియర్ నటి రమ్యకృష్ణ, మిర్నా మీనన్, హాస్య నటుడు యోగి బాబు వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తుండగా, ఈ ఏడాది చివర్లోనే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# మా ఇంటి బంగారం సమంత కోసం వెయిటింగ్

మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించారు. ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇది సెన్సార్ పనులు పూర్తి చేసుకుని యూఏ సర్టిఫికెట్‌ను అందుకుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. 'కుటుంబ భావోద్వేగాలతో నిండిన యాక్షన్ చిత్రమిది. ప్రేక్షకులు పెట్టే డబ్బులకు.. వెచ్చించే సమయానికి.. అన్నింటికీ న్యాయం చేసేలా ఉంటుంది' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సంతోష్ నారాయణన్, ఛాయాగ్రహణం: ఓం ప్రకాశ్.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com